కీ॥శే॥ ఖండవెల్లి డేవిడ్ రాజ్ గారు
విశ్వంవాయిస్ మేనేజింగ్ డైరెక్టర్

విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

విజయదశమి శుభాకాంక్షలు
పాఠకులకు, పాత్రికేయులకు,
మార్కెటింగ్ సిబ్బందికి,
రిపోర్టర్ సోదరులకు,
మిత్రులకు, బంధువులకు,
శ్రేయోభిలాషులకు,
అధికారులకు,
ప్రజాప్రతినిధులకు
విజయదశమి శుభాకాంక్షలు
తెలియజేస్తూ..
విశ్వంవాయిస్ తెలుగు పత్రిక యాజమాన్యం

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 38 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ మంగళవారం 15 అక్టోబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-

కెనడాకు భారత్
ఘాటు కౌంటర్

న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : భారత్-కెనడా మధ్య దౌత్య పోరు ముదురుతోంది. ఖలిస్తాన్ తీవ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యలో భారత్ కు సహకరించారనే ఆరోపణలతో మన రాయబారిపై కెనడా తాజాగా చర్యలు తీసుకుంది. దీంతో భారత్ కూడా ఘాటుగా స్పందించింది. భారత్ లో కెనడా రాయబారి స్టీవార్ట్ వీలర్ కు విదేశాంగశాఖ సమన్లు జారీ చేసింది. దీంతో కెనడా ఎలా స్పందిస్తుందన్నది ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది. గతంలో ఇరుదేశాల మధ్య ఇదే అంశంపై పలుమార్లు వివాదాలు నెలకొన్నాయి. తాజాగా కెనడాలో భారత హైకమిషనర్ గా పనిచేస్తున్న సంజయ్ కుమార్ వర్మను హర్దీప్ సింగ్ నిజ్జార్ కేసులో ఆసక్తి కలిగిన వ్యక్తిగా ఆ దేశం అభియోగాలు మోపింది. అంతకు ముందు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోను ఉద్దేశించి భారత్ ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఆయన ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని, కెనడా గడ్డపై వేర్పాటువాద శక్తుల్ని అడ్డుకోవడంలో విఫలమయ్యారని విమర్శించింది. దీంతో కెనడా ప్రభుత్వం భారత హైకమిషనర్ ను టార్గెట్ చేసింది. దీనికి స్పందనగా భారత్ కూడా కెనడా దౌత్యవేత్త స్టీవార్ట్ వీలర్ కు సమన్లు జారీ చేసింది. కెనడా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై

మిగతా 2లో..

రాహుల్‌కు హర్యానా
నేర్పిన పాఠం

న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : మహారాష్ట్ర ఎన్నికల ఫీవర్ మొదలైంది. ఏ క్షణమైనా ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయనుంది. ఇప్పటికే ఈ మేరకు తుది కసరత్తు జరుగుతోంది. అటు పార్టీలు ఎన్నికల ప్రచారం ప్రారంభించాయి. హర్యానా, జమ్మూ అండ్ కాశ్మీర్ ఫలితాలతో మహారాష్ట్ర ఎన్నికల వేళ బీజేపీలో జోష్ పెరిగింది. హర్యానాలో అధికారం అందినట్లే అంది చేజారటంతో రాహుల్ గాంధీ అలర్ట్ అయ్యారు. మహారాష్ట్రలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పార్టీ నేతలతో నేడు కీలక భేటీ ఏర్పాటు చేసారు. కూటమితో కలిసి ఎన్నికల కోసం దిశా నిర్దేశం చేస్తున్నారు. హర్యానా ఫలితంతో మహారాష్ట్ర ముఖ్య నేతలతో రాహుల్ గాంధీ కీలక సమావేశం ఏర్పాటు చేసారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నానా పటోల్ తో పాటుగా విజయ్ వాడెట్టివార్, చౌహాన్, బాలా సాహెబ్ థోరట్, వర్షా గైక్వాడ్, రమేశ్ చెన్నితల ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు వచ్చే నెలలో ఎన్నికలు జరగనున్నాయి. ఇక

మిగతా 2లో..

గాడి తప్పేసిన 'భావ ప్రకటనా' స్వేచ్ఛ!

న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛ గాడి తప్పేసింది. ఎవరైనా చిన్నస్థాయిలో ఉన్నవారు నోటికి పనిచెబితే.. పెద్దలైన వారు సరిదిద్దాలి. దేశంలో కొన్నాళ్ల కిందటి వరకు ఇలానే నడిచింది. చిన్ననేతలు తప్పులు చేసినప్పుడు అది ఏపార్టీ అయినా.. ఆయా పార్టీ లో ఉన్న పెద్దలు సరిదిద్దేవారు. కానీ,

మిగతా 2లో..

కయ్యానికి యమ 'కిమ్'కరుడు

దక్షిణ కొరియా : దేశంలో వరదలు వచ్చినందుకు అధికారులను ఉరి తీసినా అతడే.. పొరుగు దేశంపైకి చెత్త బెలూన్లను వదిలి చిరాకు పెట్టినా అతడే.. అణు పరీక్షకు దిగినా అతడే.. కొవిడ్ రాకుండా సరిహద్దులను మూసేసినా అతడే.. ఇప్పుడు అతడు ఏకంగా సరిహద్దులను దున్నేస్తున్నాడు.. కయ్యానికి

మిగతా 2లో..

ప్రభుత్వాన్ని తెచ్చింది మేము..
మా మాట వినరా ?

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం క్రెడిట్ వార్ జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ఘన విజయం సాధించింది. కూటమి సర్కారుకు భారీ విజయం రావడం వెనుక ఘనతంతా తమదేనని, కాదు కాదు ఆ క్రెడిట్ అంతా తమదేనని కూటమిలో లోలోపల తన్నులాటలు జరుగుతున్నాయి. గుద్దులాటలు జరుగుతున్నాయి. కూటమి అధికారంలోకి రావడానికి మేం కారణమంటే మేము కారణమని చెప్పుకుంటున్నవారి సంఖ్య ఎక్కువగా ఉంది. విజయానికి ఫాదర్స్ ఎక్కువ. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కూటమి విజయానికి ఫాదర్స్ ఎక్కువయ్యారు. అలాంటి

మిగతా 2లో..

ముఖ్యమంత్రి చంద్రబాబుపై పవన్ ప్రశంసల వర్షం

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "పల్లె పండుగ" వారోత్సవాలను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించారు. కృష్ణాజిల్లా కంకిపాడులో ఆయన దీనికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పవన్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

మిగతా 2లో..

ఈసీకి కపిల్ అల్టిమేటం!

న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : ఎన్నికల్లో గెలిస్తే ఒకలా.. ఓడితే మరోలా వ్యవహరించే రాజకీయ పార్టీలు.. ఓడిన ప్రతిసారీ ఈవీఎంలపై సందేహాలు వ్యక్తం చేయటం.. దానికి సంబంధించిన ఒకట్రెండు అంశాల్ని హైలెట్ చేస్తున్న సంగతి తెలిసిందే. గతానికి భిన్నంగా హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య విజయాన్ని సాధించిన బీజేపీపై పలు సందేహాలు వ్యక్తం చేస్తోంది కాంగ్రెస్ పార్టీ. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని పలు సర్వే సంస్థలన్ని తేల్చి చెప్పినా.. తుది ఫలితం మాత్రం అందుకు భిన్నంగా బీజేపీ సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. దీనిపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేయటమే కాదు.. ఈవీఎంలపై కొత్త సందేహాల్ని తెర మీదకు తీసుకొచ్చింది. ఈసారి ఈవీఎంలపై కాంగ్రెస్ ప్రధాన ఆరోపణ ఏమంటే.. ఈవీఎంల బ్యాటరీలు 80 శాతం కంటే తక్కువ ఛార్జింగ్ ఉన్న చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు అధికృత ప్రదర్శిస్తే.. 99 శాతం చార్జింగ్ ఉన్న ఈవీఎంలలో బీజేపీ అనుకూల ఫలితాలు వచ్చాయన్నది కాంగ్రెస్ ఆరోపణగా తెలిసిందే. ఈ సందేహాలపై తమకు సమాధానం కావాలని కాంగ్రెస్ కోరుతోంది. తాజాగా ఈ అంశంపై క్లారిటీ కోసం సీన్లోకి వచ్చారు సీనియర్ కాంగ్రెస్ నేత.. ప్రముఖ న్యాయవాది, రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్. ఈవీఎంలపై తమకున్న సందేహాల్ని కేంద్ర ఎన్నికల సంఘం నివ్రతి చేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఈవీఎంల దుర్వినియోగం జరుగుతోందనే తాను భావిస్తున్నట్లుగా పేరకొన్న కపిల్ సిబల్.. అది ఏమేరకు అన్న విషయాన్ని తాను

మిగతా 2లో..

చంద్రబాబుపై షర్మిల విసర్లు

మద్యం షాపుల కేటాయింపు చంద్రబాబు పారదర్శకత, నిస్పాక్షికతకు ఉదాహరణ

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన మద్యం పాలసీలో భాగంగా లిక్కర్ షాపుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మద్యం షాపులు కేటాయించే డ్రా నేడు ఉదయం నుండి కొనసాగింది. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 3,396 మద్యం దుకాణాలకు 89,882 మంది దరఖాస్తు చేసుకోగా, డ్రా తీసి షాపులు కేటాయించారు. దీంతో లిక్కర్ షాపుల కేటాయింపుపై, ఏపీ మద్యం పాలసీపై చంద్రబాబును టార్గెట్ చేసి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. కూటమి సిండికేట్లకే 3 వేలకు పైగా మెజారిటీ షాపులు ప్రభుత్వ పనుల్లో రాజకీయ జోక్యం వద్దని చెప్పిన సీఎం చంద్రబాబు మద్యం సిండికేట్లను అరికట్టడంలో రాజకీయ చోద్యం చూస్తున్నారన్నారు వైఎస్ షర్మిల. ఎక్కడికక్కడే అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై సిండికేట్లుగా ఏర్పడి మద్యం షాపులను దక్కించుకున్నారని తెలిసిందని వైఎస్ షర్మిల ఆరోపించారు. కూటమి సిండికేట్లకే 3 వేలకు పైగా మెజారిటీ షాపులు దక్కాయంటే అసలేం జరిగిందో అర్థం చేసుకోవచ్చున్నారు. "పళ్ళెం, గరిటెతో చంద్రబాబుకు వినపడేలా వైఎస్ షర్మిల మోత!" మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల కనుసన్నల్లోనే టెండర్ల ప్రక్రియ మీ పారదర్శకత, నిస్పాక్షికత ఎంత గొప్పగా ఉందో అర్థం అవుతుందని చంద్రబాబును వైఎస్ షర్మిల టార్గెట్ చేశారు. మీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల కనుసన్నల్లోనే టెండర్ల ప్రక్రియ సాగిందని షర్మిల

మిగతా 2లో..

రేవంత్ సర్కార్‌కు మూసీ పరీవాహక ప్రాంతాల ప్రజలు షాక్

హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ : హైదరాబాద్లో హైడ్రా వ్యవస్థను తీసుకువచ్చి చెరువుల ఎఫ్ టి ఎల్ పరిధిలోను, బఫర్ జోన్ లలోనూ, అలాగే ప్రభుత్వ భూములను కబ్జా చేసి నిర్మించిన కట్టడాలను కూల్చివేతలకు పాల్పడుతున్న రేవంత్ సర్కార్ మూసి ప్రక్షాళనకు రెడీ అయిన విషయం తెలిసిందే. మూసి సుందరీకరణ పేరుతో మూసి పరివాహక ప్రాంతాలలో ఉన్న పలు కాలనీలలో ఇండ్లు కూల్చివేయడం కోసం సర్వే కూడా నిర్వహించారు. మూసీ రివర్ బెడ్ లో 16 వేల నిర్మాణాల తొలగింపుకు నిర్ణయం ఈ సర్వేలో దాదాపు 16 వేల నిర్మాణాలు మూసి రివర్ బెడ్ లో సర్వే ద్వారా గుర్తించామని మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇటీవల వెల్లడించారు. అంతేకాదు ఈ నిర్మాణాలను తొలగించడానికి కార్యచరణ కూడా రూపకల్పన చేసినట్టు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క నిర్వాసితులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేసి పునరావాసం కల్పిస్తామని పేర్కొన్నారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో భూసేకరణ అప్పుడే మూసి పరివాహక ప్రాంత ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించి పునరావాసం కల్పించిన తర్వాతనే నిర్మాణాల తొలగింపు కార్యక్రమం ప్రారంభమవుతుందని కూడా మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వెల్లడించింది. బఫర్ జోన్ కు సంబంధించిన భూసేకరణ పునరావాస చట్టం ప్రకారం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, ప్రభుత్వ అనుమతి వచ్చిన తర్వాత చట్టప్రకారం నష్టపరిహారం ఇచ్చిన తరువాతనే భూసేకరణ ప్రారంభిస్తామని వారు వెల్లడించారు. రేవంత్ ప్రభుత్వానికి షాక్ మూసి పరివాహక ప్రాంత ప్రజలు ఎవరూ

మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

గాడి తప్పేసిన 'భావ ప్రకటనా' స్వేచ్ఛ!

పెద్ద నేతలే రోడ్డున పడితే? మంచినీళ్ల కుళాయి దగ్గర కీచులాడుకున్నట్టు కీచులాడుకుంటే.. ఎవరు మాత్రం అడ్డు చెప్పగలరు? ఎవరు మాత్రం వారిని సరిదిద్దగలరు? ఇదీ.. ఇప్పుడు ప్రజాస్వామ్యానికి, ముఖ్యంగా భావ ప్రకటనా స్వేచ్ఛకు పట్టిన దుర్గతి! బీజేపీతో మొదలైన ఈ వివాదం.. ఇప్పుడు కాంగ్రెస్ వరకు చేరింది. ఒకరిపై ఒకరు కీచులాడుకుంటూనే ఉన్నాయి. ముఖ్యంగా ఎక్కడైనా ఎన్నికలు వస్తే.. చాలు అగ్రనేతలు సైతం పూనకం వచ్చినట్టు మాటలు జారేస్తున్నారు. ఇప్పుడు బీజేపీ-కాంగ్రెస్ పార్టీల అగ్రనాయకులు కూడా ఇలానే చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తాజాగా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. మహారాష్ట్ర ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఆయన వీరోచిత వాగ్ధాటితో రెచ్చిపోతున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నవారంతా(సబ్ కా నేతగణ్ అర్బన్ నక్సల్స్ హై) పట్టణ నక్సలైట్లేనని తీర్మానం చేశారు. వాస్తవానికి ఈ మాటను కొన్నాళ్ల కిందటి వరకు కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా అనేవారు. ప్రధానిమాత్రం అర్బన్ నక్సలైట్ల మద్దతు ఉందని చెప్పేవారు. కానీ తాజాగా అసలు కాంగ్రెస్‌లో ఉన్నవారంతా అర్బన్ నక్సలైట్లేనని తీర్మానం చేశారు. దీనికి కౌంటర్‌గా కాంగ్రెస్ కూడా అదే రేంజ్‌లో వ్యాఖ్యలు గుప్పించింది. కాంగ్రెస్ అగ్రనేత, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా.. ఈ స్థాయిలోనే మాటలు తూలారు. బీజేపీలో ఉన్నవారంతో టెర్రరిస్టులేనని చెప్పారు. వారివల్లే దేశంలో మతకలహాలు, సామాజిక వివక్ష పెరుగుతోందని దుయ్యబట్టారు. వారే హత్యలు చేస్తారు. వారే దాడులు చేస్తారు. ఎస్సీ, ఎస్టీ వ్యక్తుల నోటిలో మూత్రం పోసి ఆనందిస్తారు. అందుకే అది(బీజేపీ) టెర్రరిస్టుల పార్టీ అని దుయ్యబట్టారు. తొలి ప్రధాని నెహ్రూ ఓ సందర్భంలో పార్లమెంటులో మాట్లాడుతూ.. చూడండి మీరు చిన్నవాళ్లు. ఏమైనా మాట్లాడొచ్చు. కానీ, పెద్దలుగా(ప్రధాని) మేం మాట్లాడే ప్రతి మాటను తూకం వేయాల్సి ఉంటుంది. లేకపోతే.. ప్రజల ముందు చులకనవుతాం. అని అప్పటి కాంగ్రెస్ ఎంపీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అంతటి విలువైన స్థానంలో ఉన్న ప్రధాని మోడీ, అంతే స్థాయిలో గౌరవ ప్రదమైన పోస్టులో ఉన్న మల్లికార్జున ఖర్గేలే దారి తప్పేస్తే.. ఎవరు మాత్రం వారికి చెబుతారు? అనేది కీలకప్రశ్న

కయ్యానికి యమ 'కిమ్'కరుడు

కాలు దువ్వుతున్నాడు. ఓవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం.. మరోవైపు ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం.. ఇంకోవైపు ఇక్కడ యుద్ధం ప్రారంభ సూచన.. ఏం జరగబోతోందో? కొన్ని దశాబ్దాల కిందట దాకా ఒకటిగానే ఉన్న కొరియా ద్వీప కల్పం ఇప్పుడు ఉత్తర, దక్షిణ కొరియాలుగా విడిపోయింది. దక్షిణ కొరియా ప్రజాస్వామ్య పాలనలో అద్భుతంగా డెవలప్ అయితే.. ఉత్తర కొరియా లెఫ్ట్ ఐడియాలజీ నియంతలు కిమ్ ల చేతుల్లోకి వెళ్లింది. అప్పటినుంచి రెండు దేశాల మధ్య కయ్యం నడుస్తోంది. వీటిని విభజించేందుకు నిస్సైనిక (సైన్యం ఉండని) ప్రాంతం ఉంది. అయితే, తరచూ కయ్యానికి కాలు దువ్వడం ఉత్తర కొరియా నియంత కిమ్ కు అలవాటే. గతంలో ఇలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడిన వేళ అమెరికా రంగంలోకి దిగింది. దక్షిణ కొరియాతో కనెక్ట్ అయ్యే రోడ్లు, రైల్వే మార్గాలను ధ్వంసం చేసేందుకు ఉత్తర కొరియా ప్రయత్నిస్తోంది. రవాణా మార్గాలను నాశనం చేస్తామని ఇప్పటికే ఆ దేశం హెచ్చరించింది. ఒకవేళ యుద్ధం జరిగితే.. దక్షిణ కొరియా దళాలు తమ దేశంలోకి రాకుండా ఉత్తర కొరియా ఈ పనిచేస్తోంది. ఇప్పటికే దక్షిణ కొరియా తమపైకి డ్రోన్లు పంపిస్తోందని కిమ్ మండిపడుతున్నారు. అందుకే కయ్యానికి సిద్ధమవుతున్నారు. భారీ కేమోఫ్లాజ్ లతో ఉత్తర కొరియా సైన్యం రోడ్ల ధ్వంసానికి దిగుతోంది. డ్రోన్లు వచ్చినా సహించం.. దక్షిణ కొరియా డ్రోన్లు తమ గగనతలంలోకి వచ్చినా.. కరపత్రాలు జారవిడిచినా.. తాము దాడికి దిగుతామని ఉత్తరకొరియా హెచ్చరిస్తోంది. శతఘ్ని దళం సహా ఇతర కీలక యూనిట్లను సరిహద్దుల్లోకి పంపింది. ఉత్తర కొరియాలో బాగా బలమైన నాయకురాలైన నియంత కిమ్ చెల్లెలు కూడా హెచ్చరికలు చేసింది. ఇంత జరుగుతున్నా దక్షిణ కొరియా మాత్రం నోరు మెదపడం లేదు. అవి చెత్త బెలూన్లు కాదు.. జీపీఎస్ బెలూన్లు ఇప్పటివరకు టెక్నాలజీకి ఉత్తర కొరియా చాలా దూరం అని అందరూ అనుకున్నారు. దక్షిణ కొరియాపైకి చెత్త బెలూన్లు పంపితే ఇదేం చెత్త పని అని విమర్శించారు. కానీ, ఆ బెలూన్ల వెనక పెద్ద ప్రణాళికే ఉందట. ఆ బెలూన్లకు జీపీఎస్ పరికరాలను అమర్చినట్లు దక్షిణ కొరియా దళాలు గుర్తించాయి. ఈ ఏడాదిలోనే 4.44 లక్షల డాలర్ల ఖర్చుతో 6 వేల బెలూన్లను ఉత్తర కొరియా వదిలింది. ఇవన్నీ దక్షిణ కొరియా విమానాలకు ఇబ్బందులు తెచ్చాయి. సియోల్ విమానాశ్రయాల్లోని రన్ వేలను మూసేయాల్సి వచ్చింది. అయితే, దక్షిణ కొరియా కూడా ఏమీ తక్కువ తినలేదు. డ్రోన్లలో కరపత్రాలు ఉంచి ఉత్తర కొరియా రాజధాని ప్యాంగ్ యాంగ్ లో విడుస్తోంది. అందుకే కిమ్ కు అంత మంట. చివరకు సరిహద్దులను తవ్వేసి.. డ్రోన్లు కనిపించినా కాల్చేస్తాం అని హెచ్చరిస్తున్నది ఇందుకే.

ఘాటు కౌంటర్

వివరణ ఇవ్వాలని ఆయన్ను ఆదేశించింది. దీంతో వీలర్ ఏం చెప్పబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది. వీలర్ స్పందన ఆధారంగా మన విదేశాంగశాఖ తదుపరి చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో భారతీయుల పాత్రపై కెనడా పదే పదే చేస్తున్న ఆరోపణలు కేంద్రాన్ని చికాకుపెడుతున్నాయి.

నేర్పిన పాఠం

కాంగ్రెస్ భాగస్వామిగా ఉన్న మహా వికాస్ అఘాడిలో మిత్రపక్షాలు ఈ సారి తమకు ఎక్కువ సీట్లు కావాలని డిమాండ్ చేస్తున్నాయి. సీఎం ఎవరనేది తరువాత నిర్ణయించినా..తమ బలానికి అనుగుణంగా సీట్ల కేటాయింపు జరగాలని ఒత్తిడి పెంచుతున్నాయి. దీంతో, రాహల్ గాంధీ ఈ సమావేశంలో భాగస్వామ్య పక్షాలతో సమన్వయం.. సీట్ల సర్దుబాటు..ప్రచారం పైన ప్రధానంగా సూచనలు చేసే అవకాశం కనిపిస్తోంది. బీజేపీ కూటమి లక్ష్యంగా హర్యానాలో కాంగ్రెస్ ఓటమి వెనుక ప్రధానంగా పార్టీలోని ముఖ్య నేతల మధ్య విభేదాలు.. సమన్వయం లేకపోవటమే ప్రధానమని గుర్తించిన రాహుల్ మహారాష్ట్రలో అలాంటి పరిస్థితులు రాకుండా ముందస్తు చర్యలు ప్రారంభించారు. కూటమిలోని మూడు పార్టీల నుంచి ఎన్నికల సమన్వయానికి ఒక కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి. ఇటు బీజేపీ కూటమిని ఫిక్స్ చేయటానికి ముఖ్యమంత్రి ఎవరో ప్రకటించాలని డిమాండ్ చేస్తోంది. దీని పైన ఉద్దవ్ థాక్రే స్పందించారు. అధికారంలో ఉన్న కూటమి తమ సీఎం ఎవరో చెబితే.. తమ నుంచి ఎవరో సీఎం అభ్యర్థి తాము ప్రకటిస్తామని కౌంటర్ ఇచ్చారు. అధికార కూటమిని లక్ష్యంగా చేసుకొని అనేక ఆరోపణలు చేసారు. ప్రభుత్వం అన్నింటా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఇక, ఇప్పుడు రాహుల్ సమావేశం తరువాత కాంగ్రెస్ సైతం తమ కార్యాచరణ వేగవంతం చేసే అవకాశం ఉంది.

మా మాట వినరా ?

ఫాదర్స్ కూటమిలో తమకు కావాల్సింది తమకు రావడం లేదనో, తమకు దక్కాల్సింది తమకు దక్కడం లేదనో అసంతృప్తులు, అలకలతో ఉన్నారు. ఒకసారి కూటమి అధికారంలోకి రావడానికి సంబంధించిన క్రెడిట్ తీసుకుంటున్నవారు తామే అధికారంలోకి తెచ్చామని చెబుతున్నవారి గురించి ఓసారి చెప్పుకుందాం! ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానంగా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయనను ప్రతిపక్షంగా భావించింది, ఆయనను తమ ప్రత్యర్థిగా అనుకున్నది ఒక్క తెలుగుదేశంపార్టీ మాత్రమే కాదు, అక్కడున్న మీడియా కూడా ! వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కూడా ప్రతి సందర్భంలో బహిరంగ సభలలో కావచ్చు, మీడియాను అడ్రస్ చేస్తున్నప్పుడు కావచ్చు అందరిని కలిపే మాట్లాడుతుండేవారు. చంద్రబాబునాయుడుతో పాటు అక్కడున్న మీడియా సంస్థల పేర్లను ప్రస్తావిస్తూ వారంతా తమ ప్రత్యర్థులు అని ఆయన చెప్పేవారు. ఈ నేపథ్యంలోనే జగన్మోహన్‌రెడ్డి ఎవరినైతే టార్గెట్ చేశారో వారంతా మీడియాను పక్కన పెట్టి జగన్‌పై పోరాటానికి సిద్ధమయ్యారు.

ఇలాంటి మీడియా సంస్థలలో ప్రధానమైనది ఆంధ్రజ్యోతి. వైఎస్ జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అయిదేళ్ల పాటు రకరకాల వార్తలను వండి వార్చింది. రకరకాల చర్చలతో ప్రభుత్వంపై దుమ్మెత్తిపోసింది. జగన్మోహన్‌రెడ్డి సర్కారుకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని కూటగట్టిందన్నది ఆ సంస్థ అభిప్రాయపడుతోంది. జగన్ ప్రభుత్వం అయిదేళ్ల పాలనలో చేసిన ఒక్క మంచి కూడా లేదంటూ, రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిందటూ, రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిందంటూ చాలా పెద్ద ఎత్తున టీవీ ద్వారా, పత్రిక ద్వారా ప్రచారం చేస్తూ వచ్చింది ఆంధ్రజ్యోతి పత్రిక. అలాగే టీవీ 5 కూడా జ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏడాది, ఏడాదిన్నర కాలం తెలుగుదేశం పార్టీ కెందిన అధికార చానెల్‌గా మారిపోయింది. తెలుగుదేశంపార్టీ కనుసన్నల్లోనే నడిచింది. ఎవరు అవునన్నా, ఎవరు కాదన్నా తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ ఈ విషయం తెలుసు.

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి రావడానికి వెనుక తమ పాత్ర గణనీయంగా ఉందని ఈ రెండు మీడియా సంస్థలు చెప్పుకుంటున్నాయి. అదే సమయంలో ఈనాడు పత్రిక గురించి చెప్పాలి. ఈనాడు కూడా జగన్‌కు వ్యతిరేకంగా పుంఖాను పుంఖాలుగా వార్తలు రాసింది. కూటమి అధికారంలోకి రావడం వెనుక తమ పాత్రను విస్మరించడానికి వీల్లేదని అంటోంది ఈనాడు. ఇది మీడియాకు సంబంధించిన విషయం. ఇక రాజకీయపార్టీల విషయానికి వస్తే జనసేన పార్టీని ముందుగా చెప్పుకోవాలి. పవన్ కల్యాణ్ లేకపోతే కూటమి ఏర్పడేదే కాదు అని స్వయంగా చంద్రబాబునాయుడే పలు సందర్భాలలో చెప్పారు. పవన్‌కల్యాణ్ లేకపోతే ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలిపోయేవి. జగన్మోహన్‌రెడ్డికి లాభం చేకూరేది. కాబట్టి పవన్ కల్యాణ్ కారణంగానే ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వచ్చిందని చెప్పేవారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. అసలు పవన్ కల్యాణ్ కల్పించుకోకపోయి ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఏర్పడేదే కాదు. నారా లోకేశ్ పాదయాత్ర కూడా కూటమి విక్టరీలో తన వంతు పాత్రను పోషించింది. లోకేశ్ పాదయాత్ర తర్వాత టీడీపీ క్యాడర్‌లో ఉత్సాహం వచ్చింది. ధైర్యం వచ్చింది. ఆత్మవిశ్వాసం వచ్చింది. ఇలా చాలా మంది ఎవరికి వారు కూటమి అధికారంలోకి రావడానికి తామే కారణమని చెప్పుకుంటున్నారు.

పవన్ ప్రశంసల వర్షం

చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ప్రసంగించిన పవన్.. చంద్రబాబుపై ప్రశంసల జల్లులు కురిపించారు. అవును… "పల్లె పండుగ" వారోత్సవాలని ప్రారంభించిన పవన్ కల్యాణ్ అనంతర జరిగిన సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు పై ఆయనకున్న నమ్మకాన్ని.. బాబు అనుభవంపై తనకున్న గౌరవాన్ని మరోసారి వివరించారు. ఇందులో భాగంగా… నాలుగో దఫా సీఎంగా ఉన్న చంద్రబాబే తనకు స్ఫూర్తి అని పవన్ కల్యాణ్ తెలిపారు. ఇదే సమయంలో… నాయకుడి కష్టం, అనుభవం రాష్ట్ర శ్రేయస్సుకు ఉపయోగించుకోకపోతే తప్పు చేసినవాళ్లం అవుతామని.. చంద్రబాబు అపారమైన అనుభవమే రాష్ట్రానికి బలమని.. అందుకె ఆ రోజు కలిసి వెళ్లాలని నిర్ణయం తీసుకున్నామని.. నాడు తీసుకున్న ఆ నిర్ణయం నేడు సరైనదేనని అనిపిస్తోందని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. క్యాబినెట్ సహా అధికారులతో జరిగే సమావేశాల్లో వివిధ అంశాలపై చంద్రబాబు చాలా బలంగా మాట్లాడుతుంటారని.. శాఖల మధ్య సమన్వయం ఎలా ఉండాలనే దానిపై అధికారులకూ దిశానిర్ధేశం చేతుంటారని పవన్ చెప్పుకొచ్చారు! ఇదే క్రమంలో… కొన్ని అభివృద్ధి పనులు చేసేటప్పుడు పంచాయతీరాజ్ శాఖ చాలా శాఖలతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఇక ఒకేరోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించామని.. దేశంలో ఇలా జరగడం ఇదే తొలిసారని.. ఇప్పటికే పంచాయతీ తీర్మానాలు చేసిన పనులకు పరిపాలన, సాంకేతిక ఆమోదం ఇచ్చామని.. సుమారు రూ.4,500 కోట్ల నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు.

ఈసీకి కపిల్ అల్టిమేటం!

చెప్పలేనని చెప్పారు. ఈవీఎంల వాడకాన్ని తాను మొదట్నించి వ్యతిరేకిస్తున్నట్లుగా పేర్కొన్నారు. పారదర్శకత లేనిది ఏదైనా.. దానికి తాను వ్యతిరేకంగా పేర్కొన్న కపిల్ సిబల్.. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎంలలో తేడాలపై తమ పార్టీ లేవనెత్తిన సందేహాలను తీర్చాలని డిమాండ్ చేస్తున్నారు సిబల్. ఇప్పటికే తమకున్న సందేహాలపై ఈసీకి సమాచారాన్ని అందించామని.. వాటిని తీర్చాల్సిన బాధ్యత ఈసీపై ఉన్నట్లు డిమాండ్ చేశారు. మరి.. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం ఏ మేరకు స్పందిస్తుందో చూడాలి.

చంద్రబాబుపై షర్మిల విసర్లు

విమర్శించారు. సాధారణ ప్రజలకు షాపులు దక్కకుండా రాష్ట్ర వ్యాప్తంగా బెదిరింపులకు పాల్పడ్డారని ఆమె ఆరోపించారు. ప్రాణాలు పోతాయని హెచ్చరికలు చేశారని వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. ఏసీ రూముల్లో కూర్చుని హెచ్చరిస్తే సరిపోతుందా? కూటమి నేతలకు కాదని పొరపాటున ఎవరికైనా లాటరి చిక్కితే, లైసెన్స్ ఇస్తారా ? లేక 30 శాతం కమీషన్ ఇస్తారా ? లేకుంటే చస్తారా ? అంటూ బెదిరించారని వైఎస్ షర్మిల ఆరోపించారు. మమ్మల్ని కాదని మద్యం ఎలా అమ్ముతారో చూస్తాం అంటూ బహిరంగంగానే సవాళ్లకు పాల్పడ్డారని ఆమె పేర్కొన్నారు. సీఎం గారు! ఏసీ రూముల్లో కూర్చుని హెచ్చరికలు జారీ చేస్తే సరిపోతుందా? చర్యలు ఏవి ? అని ప్రశ్నించారు వైఎస్ షర్మిల. మీ పాపాల చిట్టాలు బయటపడకుండా ఇలా చేస్తున్నారా? గత వైసీపీ only cash అని గుడిని మింగేస్తే ఇప్పుడు మీరు లింగాన్ని మింగేస్తున్నారు అంటూ చంద్రబాబును టార్గెట్ చేసి సెటైర్లు వేశారు. ప్రైవేటు పేరుతో తక్కువ ధర అని చెప్పి, మద్యం ఏరులై పారించి, వేల కోట్లు దోపిడీకి కూటమి సర్కార్ తెరలేపిందని మండిపడ్డారు. అందుకేనేమో మీ పాపాల చిట్టాలు రేపు బయటపడకుండా ఉండటం కోసం, పాత సర్కారు మద్యం స్కాములోని పాపాలపుట్టలు బద్దలుకాకుండా జాగ్రత్త పడుతున్నారన్నారు వైఎస్ షర్మిల.

ప్రాంతాల ప్రజలు షాక్

ఎటువంటి అపోహలకు గురికా వద్దని అర్హులందరికీ కచ్చితంగా పునరావాసం కల్పించడం జరుగుతుందని స్పష్టం చేశారు.అయినప్పటికీ ఈ క్రమంలో మూసి పరివాహక ప్రాంత ప్రజలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి షాక్ ఇచ్చారు. తమ ఇల్లు కూల్చవద్దని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పదేపదే విజ్ఞప్తి చేసిన మూసి పరివాహక ప్రాంతాల ప్రజలు హైకోర్టును ఆశ్రయించారు. పవన్ ముంగిట కోర్ట్ చిక్కులు.. బయటపడేదెలా.? ఎ కోర్టు నుండి స్టే ఆర్డర్ తెచ్చుకున్న మూసీ పరీవాహక ప్రాంతాల ప్రజలు ఫైనల్ గా మూసీ పరీవాహక ప్రాంతాల ప్రజలు పలువురు స్టే తెచ్చుకున్నారు. చైతన్యపురి, సత్యా నగర్, ఫణిగిరి కాలనీ, కొత్తపేటలో దాదాపు 100 ఇళ్ళ యజమానులు హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. మూసి సుందరీకరణకు తమ ఇల్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇచ్చేది లేదని తమ ఇళ్ళ కోసం న్యాయపోరాటం చేయడానికి కూడా తాము వెనకాడేది లేదని వారు స్పష్టం చేస్తున్నారు. వారు తెచ్చుకున్న స్టే ఆర్డర్ లను ఇళ్ళ ముందు అతికించి మరీ రేవంత్ ప్రభుత్వాన్ని ఇప్పటికైనా వెనక్కు తగ్గాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ఆదివాసి విద్యార్థులకు శాశ్వత హాస్టల్ భవనాలు ఏర్పాటు చేయాలి

ఐటీడీఏ పీవో కట్టా సింహాచలంకి ఆదివాసి జేఏసీ నాయకులు వినతి

రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్: రాజమహేంద్రవరంలో వివిధ కళాశాలలో చదువుకుంటున్న ఆదివాసి విద్యార్థులకు అదనపు శాశ్వత హాస్టల్ భవనాలు మంజూరు చేయాలని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం కి వినతిపత్రం ఇచ్చామని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లంశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రాజమహేంద్రవరం జూనియర్ కళాశాలలో,డిగ్రీ కళాశాలలో,పీజీ కళాశాలలో,టీచర్ ట్రైనింగ్ కళాశాలలో చదువుకుంటున్న ఆదివాసీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అదనపు శాశ్వత హాస్టల్ భవనాలు ఏర్పాటు చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పీఓ కట్టా సింహాచలం కి వినతి పత్రం ఇచ్చి విజ్ఞప్తి చేశామన్నారు.ఈ విషయం పై ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పీఓ కట్టా సింహచలం స్పందించి తక్షణమే అదనపు హాస్టల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,తెల్లం కామన్న దొర తదితరులు పాల్గొన్నరన్నారు.

విజయవంతంగా విజయదశమి వరకూ ఆదిత్య వాలంటీర్ల సేవలకు చేసిన సత్కారం

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: స్థానిక దేవిచౌక్ 91వ శరన్నవరాత్రి దసరా ఉత్సవాల చివరి రోజైన విజయదశమి సందర్భంగా రాజమహేంద్రవరం దేవి చౌక్ వద్ద ఆదిత్య డిగ్రీ కాలేజీల ఎన్.ఎస్.ఎస్. మరియు యువరెడ్ క్రాస్ వాలంటీర్లు చూపించిన స్వచ్ఛంద సేవలు విశేషంగా మెచ్చుకోవాల్సినవి. ఉత్సవ కమిటీ అధ్యక్షులు బత్తుల రాజరాజేశ్వర రావు,ఇతర సభ్యులు వాలంటీర్ల సేవలను ప్రశంసిస్తూ, భక్తులకు వారు అందించిన సహాయం ఎంతో ప్రాముఖ్యంగా ఉందని పేర్కొన్నారు.గత 15 సంవత్సరాలుగా నిరంతరం ఈ ఉత్సవాలలో తమ సేవలను అందిస్తూ, భక్తుల భద్రత, సక్రమ ఏర్పాట్లలో ఆదిత్య వాలంటీర్లు ఎనలేని కృషి చేస్తున్నారని, అదీ డైరెక్టర్ ఎస్.పి.గంగిరెడ్డి నాయకత్వం లో వారి పనితీరు మరింత అభినందనీయమైందని కమిటీ సభ్యులు తెలిపారు.కార్యక్రమ అధికారులైన డాక్టర్ జి.వి.ఎస్. నాగేశ్వరరావు, పోలుకోండ సాయి, శ్రీమతి కె. మహేశ్వరి, డాక్టర్ భి. హెచ్.వి. రమాదేవి ల పర్యవేక్షణలో వాలంటీర్లు ఎంతో శ్రమించారు. భక్తుల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, పూజలు సజావుగా సాగేందుకు వారు చేసిన సహకారం ప్రసంశనీయం అని సేవలలో పాల్గొన్నారు సత్కరించారు.. ఎల్లప్పుడూ ఆదిత్య విద్యాసంస్థ తమకు చేదోడువాదుడుగా ఉంటుందని ఆలయ ట్రస్ట్ కమిటీ వాళ్లు తమ అభినందనలు తెలియజేశారు.

అంతర్జాతీయ బాలికా దినోత్సవంలో బాలికల విద్యపై అవగాహన సదస్సు

అమ్మవారిని పూజిస్తాం అమ్మాయిలను వేధిస్తాం.. డా.హిప్నో పద్మా కమలాకర్, రఘునందన్ మహారాజు

District: 320A
LIONS CLUB OF HYDERABAD
NAVA BHARATH
VANITHA BHARATH
LEO CLUB OF BALA BHARATH

హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్: అమ్మవారిని పూజిస్తాం అమ్మాయిల ను వేధిస్తున్నామని డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ డైరెక్టర్ డా.హిప్నో పద్మా కమలాకర్ ఆవేదన వ్యక్తంచేశారు. అక్టోబర్ 12న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా యోగా గురు రఘునందన్ మహారాజు, నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామకృష్ణ మఠం బాలల సేవా విభాగంలో బాలికల విద్య పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం బాలికల హక్కులను గౌరవించడం, వారి సమానత్వం,ఆర్థిక సాధికారత, విద్యావకాశాలు, ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన ప్రాధాన్యతను ఇవ్వడమని తెలిపారు. బాలికలకు విద్యను అందిస్తేనే దేశ ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. ఐక్యరాజ్యసమితి 2012లో ఈ దినోత్స వాన్ని మొదలుపెట్టిందన్నారు. ఈ ఏడాది ఎంచుకున్న అంశం- భవిష్యత్తు వైపు అమ్మాయిల చూపు. బాలికల భవిష్యత్తు,వారి సవాళ్లు, విజయాలు గురించి తెలియజేసా రన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఏటా రెండు కోట్లకు పైగా అమ్మా యిలు 30 ఏళ్ల లోపు వారు అవాంఛిత గర్భందాల్చుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వారిలో సగానికి పైగా ఇన్ఫెక్షన్ సోకుతున్న వారిలో 30శాతం కౌమార బాలికలేనన్నారు. మనదేశంలో 50 శాతం అమ్మాయిలు రక్తహీనతతో అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుని దురాచారాలను రూపు మార్చుకుందామన్నారు. బాలికల విద్య, ఆరోగ్యం పై అవగాహన కోసం తల్లి దండ్రులకు,ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ ఇస్తే వేధింపులు తగ్గుముఖం పడతాయని తెలిపారు. బాలికల్లో సృజనాత్మక పెరగాలని పజిల్స్, గొప్ప మహిళల చరిత్ర పుస్తకాలను గురు రఘునందన్

District: 320A
LIONS CLUB OF HYDERABAD
NAVA BHARATH
VANITHA BHARATH
LEO CLUB OF BALA BHARATH

మహారాజు,బి.సరోజని, బి.రామారావు, ఆరతి, జి.కృష్ణవేణి, శోభా రాణి,డా.హిప్నో పద్మా కమలాకర్ ఇవ్వడం జరిగింది. గురు రఘునందన్ మహారాజు మాట్లాడుతూ ఈ రోజు ప్రత్యేకత ఏమిటంటే, ఇది బాలికల వృద్ధికి, శిక్షణకు, సామాజిక పరిరక్షణకు శ్రద్ధ ఇవ్వడం ద్వారా ప్రపంచాన్ని మెరుగుపరిచే అవకాశాన్ని గుర్తు చేస్తుందన్నారు .ఇంకా, అనేక ప్రాంతాల్లో బాలికలు పేదరికం, లైంగిక వేధింపులు, బాల్యవివాహాలు వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు.వీటిని అధిగమించడానికి ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సంస్థలు, ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఎడిటర్ వాయిస్

పుస్తకాలు ఆయన ఆత్మదర్పణాలు

పుస్తకాలను 'ఆత్మలకు పట్టిన అద్దాలు'గా అభి వర్ణించిందట వర్జీనియా వూల్ఫ్. ఆ విషయం ఆయనకు తెలుసో లేదో కానీ, రామడుగు రాధాకృష్ణమూర్తి అక్షరాలా పుస్తకాలను ఆత్మలకు అద్దాలుగానే ఎంచి, ప్రేమించారని నాకనిపిస్తుంది. ఆయన పుస్తక ప్రేమ అతివిలువైనదిబీ కొండొకచో, అవధులు మీరినదేమో అని కూడా అనిపిస్తుంది. ఈ అక్టోబర్ ఆరున, తన తొంభయ్యోయేట, ఆయన కన్నుమూయడానికి ఒక ట్రెండేళ్ళ ముందువరకూ, రాధాకృష్ణ పుస్తకాలు సేకరిస్తూనే ఉన్నారని వింటే మరోలా ఎలా అనిపిస్తుంది? హైదరాబాద్‌లోని పుస్తక ప్రియులందరి పాలిటా ముఖ్యంగా ఫిక్షన్ ప్రియుల పాలిట కల్పతరువులాంటి రాధాకృష్ణ మనకు కావలసిన పుస్తకాన్ని మన దగ్గిరకే చేర్చే ఉదారుడు. తనకే వేరే ఏ పనీ లేదన్నట్లు, "మీకంటే లక్ష పన్లుంటాయి కదా!" అని అమాయకంగా అంటూ పుస్తకం చేతిలో పెట్టే రాధాకృష్ణని ఎలా అర్థం చేసుకోవాలో ఓ పట్టాన బోధపడేది కాదు. ఆ మధ్య పునఃముద్రితమైన 'వేలుపిళ్లై', 'అలరాసపుట్టిళ్ళు' లాంటి అరుదైన పుస్తకాల కోసం, ఎక్కడోగానీ దొరకని కవి కొండల కథల కోసం రామడుగు రాధాకృష్ణ ముందు చెయ్యిచాచక తప్పలేదు. ఏ పుస్తకం గురించి అడిగినా, "లేకేం? మన దగ్గిర ఉండాలి కానీ, ఎక్కడుందో చూడాలి కాస్త... ఓపిగ్గా!" అని మా త్రమే అనేవారాయన. రెండు మూడు రోజుల తర్వాత, మనమేదో పన్లో పీకలదాకా మునిగివున్న సమయంలో అకస్మాత్తుగా ఆయన దగ్గిర నుంచి కాల్ వచ్చేదిబీ ఆ వెనకే మనం కోరుకున్న పుస్తకమూ మన చేతికి వచ్చేది. అలాంటి నిష్కామకర్మ చెయ్యడానికి ఆయనకంత ఓపికా, తీరికా ఎక్కడివో అనిపించేది!

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

గోవుల వ్యాపారానికి అడ్డాగా కమ్యూనిటీ హాల్

చోద్యం చూస్తున్న అధికారులు అక్రమ గోవుల వ్యాపారం గుట్టురట్టు

కమ్యూనిటీ హాల్
ఎర్రగొండపాకల
చింతూరు

చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం ఎర్రగొండ పాకల గ్రామం చదలవాడ పంచాయతీ ఎర్రం పేటకు చెందిన ఒక గోవుల వ్యాపారి వందల సంఖ్యలో గోవులను తరలించడానికి సిద్ధంగా ఉంచారు. ఇది ఇలా ఉండగా వారి నివాసానికి గోవులకు కాపరులకు గవర్నమెంట్ కి సంబంధించినటువంటి బిల్డింగ్ కమ్యూనిటీ హాల్ను ఎటువంటి అనుమతులు లేకుండా దాదాపు ఒక రెండు నెలల నుంచి వాడుకుంటున్నారు. సంబంధిత సచివాలయం మరియు వెటర్నరీ సిబ్బంది ప్రశ్నించగా గత 30 సంవత్సరాలు నుండి వ్యాపారం చేస్తున్నాము. దాదాపు వారానికి 1000 గోవుల పైగానే కొత్తపల్లి సంత మీదుగా వెళ్తున్నాయి . ఎటువంటి అనుమతిలేని ఈ వ్యాపారంలో 50 మంది వ్యాపారస్తులు మరియు 50 నుండి 60 కూలీలు ప్రతివారం వెళ్తూనే ఉంటాయి. ఇవాళ ఏమి కొత్త కాదు మీరు కావాలని నన్నే ఎందుకు ఈరోజు ఇలా ప్రశ్నిస్తున్నారని ఎదురు ప్రశ్న వేశారు.అలా సమాధానం ఇవ్వడంతో వెటర్నరీ డిపార్ట్మెంట్ కు చెందినటువంటి సంబంధిత అధికారి వారిని ఎటువంటి అనుమతులు లేకుండా గోవులను తీసుకు వెళ్ళడానికి వీలు లేదు. అని చెప్పడం జరిగింది. అదేవిధంగా కమ్యూనిటీ హాల్ను సచివాలయం సిబ్బంది కాళీ చేయించారు .ఈ అనుమతులు లేని వ్యాపారాన్ని రద్దుచేసి గోవులను సంరక్షించాలని గోసంగాలు గో ప్రేమికులు కోరుకుంటున్నారు.

కూటమి అధికారంలోకి వచ్చాక అత్యాచారం, హత్యలు జరుగుతున్నాయి

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ చేయమని చెప్పి.. మళ్ళీ ఆపే ప్రయంత్న చేస్తున్నట్లు నాటకాలు ఆడుతున్నారు. 82 లక్షల టన్నుల ఇసుక దోపిడీ చేసారు. బాబు సిగ్నల్ ఇచ్చారు ఇసుక దోపిడీకి రూ.60 వేలకు వచ్చింది. లారీ ఇసుక దోపిడీ పై విచారణ జరి పించండి. జగన్పై ఉన్న ప్రజాదరణ తగ్గించెదుకే టీడీపి ప్రయత్నాలు కేవలం 2 రోజులోనే ఇసుక టెండర్లు పూర్తి చేస్తారా..? ఇసుక ఇక్కడ దొరకడం లేదు. దోపిడీకి కారకుల మీరు కాదా? మంచిని చెడ్డగా చపెందుకు మీద్యను వాడు తున్నారు. చట్టం అంటే గౌరవం లేదు. ప్రజా పక్షం లో పోరాడుటం ఇసుక పాలసీ రద్దు చేసి.. ప్రజలక్ అందుబాటులో ఉండాలి ఉచితం అని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారు. పూర్తిగా ఉచిత ఇసుక ఇవ్వాలి. ఇసుక తరలించిన వారిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పది వేలకు రావాల్సిన ఇసుక 30 వెల్కు రావడం ఉచితమా? భావన నిర్మాణ కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. పవన్ స్పందించాలి. ఇసుక కొరతకు కారణం బాబు మధ్యంలో సిండికెట్లగా ఏర్పడి.. నేరాలకు ఆజ్యం పోస్తున్నారు. బాబు అబద్ధాలు తారాస్థాయికి చేరాయి. గత ప్రభుత్వం అప్పులు అన్న.. బాబు.. ప్రస్తుతం అప్పు లేనిదే పాలన నడవడం లేదు. పర్సంటేజ్ ఇస్తేనే వ్యాపారం చేస్తాం అంటున్నారు..మందు ఇవ్వ డమే నేరం.. క్వాలిటీ మదయమా.. పవన్ ఆలో చించాలి. బాబు విజనరీ పదాన్ని ఉపసం హరించుకోవాలని..

ప్రతి కుటుంబాన్ని దోచు కోవడమే..నిత్యావసర ధరలతో పెద కుటుం బాలు సంక్షో భంలోకి వెళ్లాయి. పవన్ చాలా సర్లు చాలామందిని స్ఫూర్తిగా తీసు కున్నారు., ఇంకా పవన్ నిజాలు చెప్పాడు.. బాబుతో జతకట్టి.. ఈ కార్యక్రమంలో వై.సి.పి పార్టీ సీని యర్ నాయకులు నక్కా రాజుబాబు, హు కుంపేట సొసైటీ మాజీ అధ్యక్షులు బోప్పన సుబ్బారావు, మాజీ నెప్ కేప్ డైరెక్టర్ అంగాడ సత్సప్రియ,కరుకు ఇమ్మా నియేల్ తదితరులు పాల్గొన్నారు.

మరో ప్రయత్నంలో

ఆ ఐఏఎస్, ఐపీఎస్‌లు!

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ ఏపీ క్యాడర్ కేటాయించినా తెలంగాణలో పని చేస్తున్న ఎనిమిది మంది ఐఏఎస్, ఐపీఎస్‌లు.. తెలంగాణ కేటా యించిన ఏపీలో పని చేస్తున్న ముగ్గురు ఐఏఎస్‌లు పదహారో తేదీలోపు కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్టు చేయాల్సి ఉంది. కానీ వారెవరికి స్థానాలు మారడం ఇష్టం లేదు. అందుకే అత్యున్నత స్థాయిలో తమ ప్రయ త్నాలు తాము చేసు కుంటున్నారు. నేరుగా ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి తమను ఉన్న రాష్ట్రాల్లోనే కొనసాగించేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ గా కీలక స్థానంలో అమ్రపాలి ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణలో ఉండా లను కుంటున్నారు. రిటైర్మెంట్ కు దగ్గరగా ఉన్న ఐపీఎస్ అంజనీకుమార్ కూడా అదే ప్రయత్నంలో ఉన్నారు. ఆలాగే కృష్ణజిల్లా కలెక్టర్ సృజన తెలంగాణకు వెళ్లేందుకు ఆసక్తిగా లేరు. అందరూ .. తమ స్థాయిలో గట్టి ప్రయత్నాలు చేసుకుంటున్నారు. నేరుగా ప్రభుత్వం ద్వారా ప్రయత్నం చేయడానికి సమయం తక్కువగా ఉంది. పదహారో తేదీలోపు ఆయా రాష్ట్రాల్లో రిపోర్టు చేయాల్సి ఉంది. అందుకే న్యాయ పోరాటం కూడా చేయాల నుకుం టున్నారు. కానీ సోమేష్ కుమార్ విషయంలో ఇప్పటికే కోర్టు స్పష్టమైన తీర్పు వచ్చింది. మిగిలిన వారికి భిన్నంగా తీర్పులు వచ్చే అవకాశం లేదు. అయితే తమ స్థానికత విషయంలో వారు కొత్త వాదనలు వినిపించే అవకాశం ఉంది. యూపీఎస్సీకి దరఖాస్తు చేసిన సమయంలో నమోదు చేసిన అడ్రస్ ఆధారంగా స్థానికత ఖరారు చేశారని.. కానీ తమ అసలు నేటివ్ తాము ప్రస్తుతం ఉన్న రాష్ట్రాలేనని వారు వాదించే అవకాశం ఉంది. మెత్తంగా ఆ ఐపీఎస్, ఆ ఐఏఎస్‌లకు కదలడం ఇష్టం లేదు. మరి వారి పవర్ పని చేస్తుందా ?

పిరా రామచంద్రపురంలో "పల్లె పండుగ" వారోత్సవాలు

పిరా రామచంద్రపురంలో సీసీ రోడ్లు శంకుస్థాపనలు చేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి, విశ్వంవాయిస్ న్యూస్ అక్టోబర్ 14 నుండి 20 వరకు "పల్లె పండుగ" వారోత్సవాలు. అనపర్తి నియోజకవర్గానికి సంబంధించి దాదాపుగా 14 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లుకు శంకుస్థాపనలు. అనపర్తి మండలం సంబంధించి 3.43 కొట్లు రూపాయలతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు. అనపర్తి నియోజకవర్గం అనపర్తి మండలం పిరా రామచంద్రపురంలో రూ.10,50,000/- సీసీ రోడ్లు అభివృద్ధి పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల ఎన్‌డిఎ నాయకులు, పిరా రామచంద్రపురం గ్రామ ఎన్‌డిఎ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ కోర్సుకు

చింతూరు యువకుడు ఎంపిక

చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్: హైదరాబాదులోని ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ కోర్సులో శిక్షణ పొందేందుకు చింతూరు యువకుడు రామవరపు రతన్ రాజు ఎంపిక అయ్యాడు. ఈ శిక్షణ సికింద్రాబాద్ లోని మినర్వా హెూటల్ లో ఇంపాక్ట్ ఫౌండర్ సైకాలజిస్ట్ గంపా నాగేశ్వర్రావు రెండు రోజులు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణలో ఉన్న స్థానం నుండి ఉన్నత స్థానం సాధించటం కోసం శిక్షణ ఉపయో గపడు తుందన్నారు. ఈ శిక్షణలో పాల్గొని సర్టిఫికెట్ పొందిన వ్యక్తి తమ గ్రామం, పట్టణం, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోను, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అన్ని పాఠ శాలల్లోనూ, కళాశాలల్లోనూ, గురుకుల పాఠ శాలల్లోనూ, విద్యార్థులకు ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణ ఇవ్వడానికి అర్హులని పేర్కొన్నారు. ఈ శిక్షణ లో పాల్గొన్న రతన్ రాజు ఈ ట్రైనింగు తమకు ఎంతగానో ఉపయోగపడిందని, తనకు అందుబాటులో ఉన్న అన్ని పాటశాలల కు వెళ్లి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పొందటంపై శిక్షణ ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో, నేషనల్ సెక్రటరీ సుధీర్ బంధంరావురి, ఇంపాక్ట్ ట్రెయిన్ ద ట్రైనర్ సీనియర్ మెంటర్స్,ఇన్చార్జి త్రినాధ్ దాసరి పాల్గొ న్నారు.

ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలతో

ముందుకు వెళదాం : డా.చప్పిడి

గ్రామస్థాయిలో అలయన్స్ సేవలు పెంచాలి:విఎం రావు

కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్: ప్రజలకు అవసరమైన మరిన్ని సేవలు చేయాలని, పేదవారికి అందుబాటులో సేవలు వినియోగించాలని అలయన్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక కాస్మోపాలిటన్ క్లబ్ నందు అలియన్స్ క్లబ్ ఆఫ్ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నూతన ఎల్ఎంఎఫ్ క్లబ్ గా అలయన్స్ క్లబ్ శ్రీ పద్మా రామ్ ప్రతిష్టాపన మహెూత్సవానికి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా గవర్నర్ వనం శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ పూర్వ అంతర్జాతీయ అధ్యక్షులు ఎలై విఎం రావు జ్యోతి ప్రజ్వలనతో సభ ప్రారంభించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన అలై పెంకె శివకుమార్ అధ్యక్షునిగా వీరభద్ర రావు కార్యదర్శిగాను వరప్రసాద్ కోశాధికారిగా ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా గవర్నర్ వనం శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవిత కాలపు సభ్యత్వం కలిగిన సభ్యుల్ని చేర్పించడం నాకు చాలా ఆనందంగా ఉందని మరింత మందిని అంటే మన జిల్లా 106 నెంబర్ వరకు 106 మంది సభ్యుల్ని చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నట్టు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక అంతర్జాతీయ పూర్వ అధ్యక్షులు ఎల్ఐవి రావు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కూడా మరిన్ని సేవలు విస్తరింప చేయాలని ఢిల్లీ హెడ్ ఆఫీస్ గా మన కార్యక్రమాలు జరుగుతున్నాయని భారత దేశంలో స్థాపించబడిన ఈ సంస్థ విదేశాలకు విస్తరిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ అధ్యక్షులు బాలచంద్రన్ ప్రకటించిన అంబాసిడర్ ఆఫ్ గుడ్ విల్ అవార్డు మరియు గ్రోత్ అచీవ్మెంట్ అవార్డులను గవర్నర్ శ్రీనివాస్ కు అందజేశారు. తదుపరి అర్థ సంవత్సర అవార్డు ఫంక్షన్ గవర్నర్ శ్రీనివాస్ అధ్యక్షతన అలై వీఎం రావు ముఖ్యఅతిథిగా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈ ఆరు నెలల నుంచి కష్టపడిన క్లబ్ సభ్యులకు వివిధ పాదాల్లో ఉన్నవారికి సర్వీస్ అవార్డుసు అలాగే బెస్ట్ సపోర్ట్ అవార్డ్స్ ని గవర్నర్ అందర్నీ దుస్సాలువా తో వద్ద సత్కరించి ఈ అవార్డులను అందించడం జరిగింది. ఇంటర్నేషనల్ డైరెక్టర్ అలై మాటూరు శిరీష,పూర్వ గవర్నర్ సౌత్ మల్టిపుల్ కౌన్సిల్ ఏపీ సెక్రటరీ వరలక్ష్మి, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ కొయ్యనా కుమారి, పూర్వ గవర్నర్ ఆలై మునిరెడ్డి ప్రసంగించారు.

ASSOCIATION
HALF YEAR

కార్యక్రమంలో అలయన్స్ 106 జిల్లా ఉప గవర్నర్, కే వి వి సత్యనారాయణ, జిల్లా 106 కార్యదర్శి కిరణ్ కుమార్, కోశాధికారి డాక్టర్ కృష్ణ ప్రసాద్, అలై దిలీప్ కుమార్ సదనని, రీజనల్ చైర్ పర్సన్ అలై దుర్గా సుభద్ర, స్వాతి హెల్పింగ్ అండ్ అధ్యక్షులు పెంకె గోవిందరాజులు, కార్యదర్శి మద్ద వికాస్, జోన్ చైర్మన్ నాగేంద్ర సుందరి, గణేష్, ఎన్ శ్రీనివాస్, ఎం వెంకటేష్, మణికుమార్ జోన్ చైర్మన్ రజనీ గౌరీ, వాణి శ్రీ చెక్క త్రినాధ్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు. అనంతరం గవర్నర్ వనము శ్రీనివాసరావు విజయ్ కుమారి పూర్వ అంతర్జాతీయ అధ్యక్షులు విఎం రావులను ఘనంగా సత్కరించారు.

అనపర్తిలో "పల్లె పండుగ" వారోత్సవాలు

పర్తి మహాలక్ష్మి పేటలో సీసీ రోడ్లు శంకుస్థాపనలు చేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి, విశ్వంవాయిస్ న్యూస్ అక్టోబర్ 14 నుండి 20 వరకు "పల్లె పండుగ" వారోత్సవాలు అనపర్తి నియోజకవర్గానికి సంబంధించి దాదాపుగా 14 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లుకు శంకుస్థాపనలు. అనపర్తి మండలం సంబంధించి 3.43 కొట్లు రూపాయలతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు. అనపర్తి నియోజకవర్గం అనపర్తి మండలం అనపర్తి మహాలక్ష్మి పేటలో రూ.13,00,000/- సీసీ రోడ్లు అభివృద్ధి పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల ఎన్‌డిఎ నాయకులు,తెలుగు మహిళలు,అనపర్తి టౌన్ ఎన్‌డిఎ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్డీఏ ఆధ్వర్యంలో "పల్లె పండుగ" పేరుతో

గ్రామ స్వరాజ్య స్థాపన : బత్తుల

- జాతిపిత మహాత్మగాంధీ కలలకు సాకారం



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎన్డీఏ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేసేందుకు పల్లె పండుగ కార్యక్రమం పేరుతో పెద్ద ఎత్తున పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. సోమవారం రాజానగరం మండలంలోని నరేంద్రపురం, కొత్త వెలుగుబంధ, సీతారాంపురం, పాత వెలుగుబంధ తదితర గ్రామాల్లో ఎన్డీఏ నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నరేంద్రపురంలో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ఎన్డీఏ నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాంపురం, పాత వెలుగుబంధ, నరేంద్రపురం, కొత్త వెలుగుబంధ తదితర గ్రామాల్లో ఎన్డీఏ నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా గాలికి వదిలేసి, ప్రజలకు నరకం చూపించిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న "గ్రామ స్వరాజ్య" స్థాపనకు నాంది పలుకుతూ పల్లె పండుగ పేరుతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుందన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 వేల పనులకు గ్రామసభల ద్వారా ప్రాధాన్యత పనులను గుర్తించి ఆమోదం తెలుపుతూ సుమారు 4,500 కోట్ల రూపాయల నిధులతో 2025 జనవరి నాటికి పూర్తి చేయాలన్న సంకల్పంతో పనులకు శ్రీకారం చుట్టామన్నారు. గ్రామాల్లో జరుగుతున్న పనులను ప్రజలు పర్యవేక్షించి, పనులను సకాలంలో పూర్తి చేయడానికి అధికారులకు సహకరించాలన్నారు. ప్రతి గ్రామంలో ఎన్డీఏ నాయకులకు ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు బొడ్డు వెంకటరమణ చౌదరి, నీరుకొండ వీరన్న చౌదరి, ఎంపీడీవో ఝాన్సీ, గంగిశెట్టి చంటిబాబు, నూనె వెంకన్న, చిట్టిప్రోలు పద్దరాజు, మైరెడ్డి గంగాధర్, సత్తిబాబు, వివిధ శాఖల అధికారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెంలో

ప్రజా సమస్యల తిష్ట

పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ
ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే సత్యానందరావు

రావులపాలెం, విశ్వంవాయిస్

స్తానిక రావులపాలెంలో ప్రజా సమస్యలు తిష్ట వేశాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం గ్రామం పంచాయితీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో ప్రజల సమస్యలు పేరుకుపోయాయని ఆ కష్టాల నుండి తొలగించాలని ప్రజా దర్బార్‌లో వినతులు ఇస్తున్న అర్జీ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజా దర్బార్ లో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణ రెడ్డి, గుత్తుల పట్టాభి రామయ్య మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన మద్యం షాపుల లక్కీడ్రా ప్రక్రియ

జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్

DRAWL OF LOT
COUNTER - 1
(G.SL.NO - 1 TO 66)
AMALAPURAM (1-28)
KOT... (29-53)
MUN... (54-66)

అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ : జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రక్రియ ప్రశాం తంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం ఉదయం అమలాపురం కలెక్టరేట్లోని గోదావరి భవన్లో మద్యం దుకాణాల కేటాయింపునకు సంబంధించి లక్కీ డ్రా ప్రక్రి యను దరఖాస్తుదారుల సమక్షంలో రెవెన్యూ, ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారులు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన లక్కీ డ్రా ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. రెండు కౌంటర్లు ఏర్పాటు చేసి లక్కీ డ్రా ప్రక్రి యను నిర్వహించారు. కౌంటర్ 1 వద్ద అమలాపురం, కొత్తపేట ముమ్మిడివరం సర్కిల్ లకు సంబంధించి లక్కీ డ్రా లాటరీ ప్రక్రియ నిర్వహించగా, కౌంటర్-2 వద్ద రాజోలు ఆలమూరు రామచంద్ర పురం సర్కిల్‌లకు లక్కీ డ్రా ప్రక్రియను నిర్వహించారు. ప్రశాం తంగా నిర్వహించిన మద్యం దుకాణాల లక్కీ డ్రా ప్రక్రియ మధ్యా హ్నం ఒంటిగంట వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నూతన మద్యం షాపుల విధానం ప్రకారం 2024 - 26 సంవత్సరమునకు గాను జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రక్రియ దరఖాస్తుదారుల సమక్షంలో అత్యంత పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో పూర్తిచేయడం జరిగిందన్నారు. రెండు కౌంటర్లు ఏర్పాటు చేసి రెండు కౌంటర్ల వద్ద వీడియో గ్రాఫర్లతో పూర్తి ప్రక్రియను వీడియోగ్రఫీ చిత్రీక రించినట్లు తెలిపారు. జిల్లాలోని 133 మద్యం దుకాణాలకు 4087 దరఖాస్తులు దాఖలు చేయగా ,133 మద్యం షాపులకు లక్కీ డ్రా ద్వారా 133 మందిని ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ ప్రసాద్, రెవెన్యూ, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా
నూతన మద్యం షాపుల విధానము ప్రకారము
2024 - 26 సంవత్సరమునకు గాను
లాటరీ పద్ధతి ద్వారా అభ్యర్థుల ఎంపిక
ది.14-10-2024
గోదావరి భవన్, కలెక్టర్ వారి కార్యాలయం ప్రాంగణం, అమలాపురం
DR. B.R. AMBEDKAR KONASEEMA DISTRICT

అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం

పల్లె పండుగ తో ప్రతి ఇంట్లో అభివృద్ధి వెలుగులు... శంకుస్థాపనల కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు



రావులపాలెం, విశ్వం వాయిస్ : అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలంలో పలు గ్రామాల్లో జరిగిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రావులపాలెం మండలం రావులపాడు గ్రామం మల్లాయిదొడ్డిలో 15 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేశారు. మరియు రావులపాలెం గ్రామంలో ఉన్న పార్కులో 50 లక్షల రూపాయలతో ఓపెన్ జిమ్ ఆధునికీకరణ మరియు డంపింగ్ యార్డు ఆధునీకరణ అలాగే టాయిలెట్స్,షెడ్డుల నిర్మాణానికి శంకుస్థాపన మరియు పోలీస్ స్టేషన్ పక్కన 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న బస్ షెల్టర్ కు శంకుస్థాపన చేయడం జరిగింది. అలాగే రావులపాలెం గ్రామంలో పంచాయితీ సమీపంలో 10 లక్షల రూపాయలతో నిర్మించిన రజక కమ్యూనిటీ హాలును ప్రారంభించారు. కొమరాజులంక గ్రామంలో28 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లుకు శంకుస్థాపన చేశారు. ఈతకోట గ్రామంలో 43 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణ రెడ్డి, గుత్తుల పట్టాభి రామయ్య, గ్రామ సర్పంచ్ లు , ఎం.పి.టి.సి లు, జెడ్.పి.టి.సి మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు

బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో

భాగస్వాములు అవ్వండి

బిజెపి నాయకుడు మట్టాడి వెంకటరమణ

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో 21 గ్రామపంచాయతీ ల్లోనూ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని బిజెపి నాయకుడు మట్టాడి వెంకటరమణ విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా మట్టాడి వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం పార్లమెంట్ ఎంపీ దగ్గుపాటి పూరందేశ్వరి సూచనలతో రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరికీ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ నెల 15వ తారీకు వరకూ బిజెపి సాధారణ సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని అలాగే ఈ నెల 15 తారీఖు దాటిన తర్వాత బిజెపి పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసం విశ్వకర్మ యోజన పథకం ద్వారా చేతివృత్తుల కలవారికి చేయూతనివ్వడం జరుగుతుందని అన్నారు. బిజెపి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ తప్పనిసరిగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వెంకటరమణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ అధ్యక్షుడు దాసరి సుబ్బారావు,మండల మహిళా అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి, బిజెపి పార్టీ నాయకుడు మద్దాల కొండలరావు, మండల మహిళా కార్యదర్శి కోట కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

కబ్జాలో ఉన్న సీలింగ్ భూములను తిరిగి పేదవారికే

నేటి కూటమి ప్రభుత్వం అప్పగించాలి

సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కార్యాలయం నందు రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు విలేకరుల సమావేశం ఏర్పాటుచేసారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతీ ఒక్క కుటుంబానికి భూమి ఉండాలనే లక్ష్యంతో 1973లో భూ సంస్కరణ చట్టం తీసుకొచ్చారని గ్రామీణ ప్రాంతాల్లో భూములకు సీలింగ్ విధించి భూమి లేని పేద కుటుంబాలకు ఇవ్వాలనే సదుద్దేశంతో ఈ క్రమంలో భూమి లేని పేదలకు కమ్యూనిస్టు పార్టీల కోరిక మేరకు భూ పంపిణీ కార్యక్రమం జరిగిందని పలివెల అన్నారు. ఆ భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న పేదరైతులు ఆ భూమిని అమ్మడం కానీ ఇతరులకు కొనుగోలు చేయొద్దని గతంలో అప్పుటి సర్కార్ జీవో తీసుకొచ్చారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నేడు కొందరు భూస్వాములు పేదల భూముల్లోనే సాగుచేసుకుంటూ కబ్జాలో ఉన్నారని తెలియజేశారు. పేదల భూములు వారికే తెలియకుండా ఇతరుల పేరుతో అక్రమ రిజిస్ట్రేషన్లు అయిన సంఘటనలు లేకపోలేదన్నారు. ఈ రిజిస్ట్రేషన్‌లు అధికారుల కనుసన్నాల్లోనే జరిగినా అధికారులు తమకేమీ తెలియదన్నట్లుగా వ్యవహరించడంతో నిరుపేద రైతులు దిక్కుతోచని స్థితిలో ఉంటున్నారన్నారు. సీలింగ్ భూములు పొందాలంటే భూమి లేని నిరుపేదలు అయి ఉండాలని ఆయా గ్రామాల్లో మొత్తం విస్తీర్ణంలో సగం ఎస్సి,ఎస్టీ లకు,మిగిలిన దాంట్లో మూడవ వంతు బీసీ లకు ఎక్స్ సర్వీస్ మెన్ లకి,మిగిలింది ఇతరులుకు, బంజరు భూమి పంపిణీ విధానం లోనే ఇది కూడా పంచి వారి నుండి నామ మాత్రపు ధర కి అధికారులు ఎలాట్ చేస్తారని 15 సంవత్సరాలు తరువాత డి-ఫారం అసైన్మెంట్ పట్టా,తర్వాత పాస్ పుస్తకాలు జారీ చేస్తారనే విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. అలాంటిది నిషేధిత జాబితాలో ఉన్న భూముల్ని.. రిజిస్ట్రేషన్ లు చేసుకోవడం కొనుగోలు చేసిన వారి పేరు మీద రికార్డులు కూడా మారిపోవడం, అటు రిజిస్ట్రేషన్,రెవెన్యూశాఖల పనితీరుకు అద్దం పడుతోందని మండిపడ్డారు. సీలింగ్ భూములపై అక్రమార్కులు కన్నేశారని తాతముత్తాతల నుంచి సాగు చేసుకుంటున్న భూమిని పట్టాదారులకు తెలియకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నా ఇదంతా తెలియని పట్టాదారులు మా పార్టీ కార్యాలయానికి వచ్చి లబోదిబోమంటున్నారని అన్నారు. తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని వాపోతున్నారని తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను వేడుకుంటున్నా ఫలితం మాత్రం అంతంత మాత్రంగానే ఉందని ప్రజలు తెలియజేస్తున్నారని అన్నారు. అప్పట్లో వేలాది ఎకరాలు పేదలకు పంచిన సందర్భంలో నేడు పదుల సంఖ్యలో ఆథే పేదల ఎకరాలు లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. పావలానో,అర్థణానో ఇచ్చి పేదల భూములు లాక్కున్నారని దొంగ రిజిస్ట్రేషన్ లతో భూస్వాములే మరల బాగుపడ్డారని అన్నారు. గత పాలకులు రెవెన్యూ ఆన్లైన్లో సైతం పేదల పేర్లు భూ సర్వే పేరుతో లేకుండా చేయడం ఎంతవరకూ సమంజసం అని అన్నారు. సీతానగరం మండలంలోచీపురుపల్లి,నాగంపల్లి, అచ్చియ్యపాలెం గ్రామాల్లో వందల ఎకరాలు భూస్వాముల కబంధహస్తాల్లో నేటికీ ఇరుక్కుపోయిన సందర్భం ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి కబ్జాకు గురైన పేదల భూములను దగ్గరుండి ఇప్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలివెల అన్నారు. యాజమాన్యకు హక్కులు కల్పించే లాగున అప్పటి రికార్డులలో ఉన్న ప్రభుత్వ భూములను బయటకు తీసి నేటి కూటమి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించాలని సిపిఐ ఎంఎల్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నానని వీరబాబు అన్నారు. వివిధ కారణాలతో ప్రభుత్వ,అసైన్డ్,సీలింగ్ పరంపోకు,సొసైటీల లెక్కలు తీయాల్సిన బాధ్యత ఇచ్చిన హామీలలో భాగంగా నేటి కూటమి ప్రభుత్వంపై ఆధారపడి ఉందని సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకుడు వీరబాబు అన్నారు.

విద్యార్థిని చదువుకు రూ. 10,000 ఆర్థిక సహాయం

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :

విద్యార్థి అయిన తన కుమారుని జన్మదినం వేడుకలకు అయ్యే వ్యయాన్ని మరో బీద విద్యార్థి చదువుకు బహుమతిగా ఇవ్వాలి అనుకున్నాడు ఆ తండ్రి. అంతే తన కుమారుని జన్మదిన వేడుకలను తక్కువ వ్యయంతో సాదా సీదాగా జరిపించాడు. రూ. 10,000 లను మరో విద్యార్థినికి విరాళంగా అందించాడు. జన్మతః కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరంనకు చెందిన గాది కొండబాబు శంఖవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుని ప్రయోజకుడై వ్యాపార రీత్యా హైదరాబాదులో స్థిరపడ్డారు. ఇటీవల తన కుమారుడు సాయి వెంకట శ్రీ అభినవ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. అయితే ఈ వేడుకలకు ఆయన ఓ సామాజిక ప్రయోజనం చేకూర్చారు. తన బాల్య మిత్రుడైన మైనం రామకృష్ణ కుమార్తె చక్రదర్శిని చదువుకు రూ. 10,000 లను బహుమతిగా అందించారు. ఈ ఆర్థిక సహాయాన్ని గాది కొండబాబు శంఖవరంలోని తన స్నేహితులు దాసరి శ్రీనివాసరావు, కుసుమంచి లక్ష్మణరావు, శంఖవరం లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు బొండా జగదీష్ లకు నగదు బదిలీ ద్వారా పంపించారు. గత ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా తన స్నేహితుడి కుమార్తెకు చదువుకు తన వంతు సాయం చేసి మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు హైదరాబాదీ వాసి గాది కొండబాబు. ఈ విధంగా తన కుమారుడు జన్మదిన వేడుకలను ఓ సామాజిక ప్రయోజనంగా మార్చి పదురుగురికీ ఆదర్శంగా నిలిచారు గాది కొండబాబు. ఈ రూ. 10,000 లను అందుకున్న బొండా జగదీష్,దాసరి శ్రీనివాసరావు, కుసుమంచి లక్ష్మణరావు మీడియాతో మాట్లాడుతూ మొత్తం సొమ్మను చక్రదర్శిని, ఆమె తండ్రికి అందిస్తాం అన్నారు. భవిష్యత్తులో శంఖవరం ప్రజలకు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను చేయాలని తమ మిత్రుడైన గాది కొండబాబుకు విన్నవించామని వారు పేర్కొన్నారు.

ముమ్మిడివరం మండలంలో

పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు ముమ్మిడివరం మండలంలో "పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలు" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు మాట్లాడుతూ 'పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలు' రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి సర్కారు శ్రీకారం చుట్టింది. ఐదేళ్ల పాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగిన తర్వాత, మళ్ళీ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, ఆధ్వర్యంలో మన పల్లెలు అభివృద్ధి బాట పడుతున్నాయన్నారు. ముమ్మిడివరం మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు రెండు దఫాలుగా వివిధ పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు చేపడతాం అన్నారు. సోమవారం ఉదయం అనాతవరం గ్రామంలో శంకుస్థాపన మొదలు పెట్టి తరువాత ముమ్మిడివరం మండలంలో సిహెచ్ గున్నేపల్లి, అయినాపురం, కొత్తలంక, చిన్న కొత్తలంక, మర్లపాలెం, కర్రీ వాని రేవు, గేదెలంక, అన్నంపల్లి, కొమానపల్లి, ఠాణేలంక, గాడిలంక లంక లంకాఫ్ ఠానే లంక క్రాప చింతల పూడి పాలెం పల్లవారిపాలెం 15 గ్రామాలలో ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులతో మంజూరు కాబడిన 31 పనులకు గాను 2 కోట్ల 85 లక్షల రూపాయలతో 5.28 కిలోమీటర్ల సిసి రోడ్ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసీ గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, గొలకోటి దొరబాబు, చెల్లి అశోక్, తాడి నరసింహారావు, పొద్దోకు నారాయణరావు, అర్ధాని శ్రీనివాసరావు, దొమ్మేటి రమణ కుమార్, చిక్కల అంజిబాబు, గుద్దటి జమ్మి, దూడల స్వామి నాయుడు, గోదసి పుండరీష్, గొల్లపల్లి గోపి, యళ్ల ఉదయ్, మిమ్మితి చిరంజీవి, దంగేటి శ్రీనివాస్, కురసాల శివబాబు, గీసాల చంద్రరావు, దాసరి సాయిబాబు ,బొంతు నాగరాజు, రేకాడి రాంబాబు, గుద్దటి వీరాస్వామి నాయుడు, బొక్క సత్యనారాయణ, సంసాని సత్యనారాయణ ,రమేష్, ఇసుక పట్ల వెంకటేశ్వరరావు, కుంచనపల్లి వెంకన్న బాబు, నారాయణ, సురేష్, నాగరాజు వర్మ, పాత్రుని బుజ్జి, రవి వర్మ, అయ్యల శ్రీనివాస్ కోరసిక రాము బూరుగు కళ్యాణ్ తొత్తరమోడీ జ్యోతి బాబు కాశి లాజర్ ఎంపీడీవో తాడి ఆచార్యులు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ పార్థసారథి ఎన్డియే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన బాలయోగి జ్ఞాపకార్థం బాస్కెట్ బాల్ పోటీలు

ముఖ్య అధితిగా ఎంపి హరీష్

రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ : కృతి వెంటి పెర్రాజు పంతులు జూనియర్ కాలేజీ గ్రౌండ్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి 9 బాస్కెట్ బాల్ అంతర్ జిల్లాల సబ్ జూనియర్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ బాస్కెట్ బాల్ పోటీలు దిగవంత లోక్ సభ స్పీకర్ జి.ఎం.సి బాలయోగి జ్ఞాపకార్థం మూడు రోజులు నిర్వహిం చారు. ఈ బాస్కెట్ బాల్ పోటీలకు రాష్ట్రంలో వున్న పలు జిల్లాల నుండి బాల, బాలికలు పాల్గొన్నారు. జి. ఎం.సి బాలయోగి తనయుడు గంటి హరీష్ మాధుర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అయనతో పాటు రామచంద్రపురం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ గాధంశెట్టి శ్రీదేవిశ్రీధర్,గొల్లపల్లి కృష్ణ, కె వి ఆర్ అస్పటల్ డాక్టర్, డాక్టర్ స్టాలిన్ తనయుడు రామారావు మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ క్రీడాకారులును ప్రోత్సహిస్తూ ఆంధ్రప్రదేశ్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గన్నమని చక్రవర్తి తో బాస్కెట్ బాల్ గోల్ వేయటం జరిగింది. క్రీడాకారులతో సహా పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఎంపి హరీష్ మాట్లాడుతూ మా నాన్న గారు పేరు మీద ఇంత పెద్ద ఈవెంట్ జరిపించడం చాలా ఆనందం కలిగింది అని, బాలబాలికలు అందరూ చాలా అద్భుతమైన ప్రదర్శన చేసారని అన్నారు. అయితే ఆటలో గెలుపు ఓటములు సహజమని కాని ప్రతిభ కనపరిచిన వారిని గుర్తించాలని ఉదేశంతో మొదటి బహుమతి,ద్వితీయ, తృతీయ సెలెక్ట్ చేసారన్నారు. అలానే అమలాపురంలో తన తండ్రి పేరుతో అంతర్జాతీయ స్టేడియంను త్వరలో ప్రారంభించడం జరుగుతుందని,మళ్ళీ అందరూ అక్కడ కలుసుకుందాం అని అన్నారు. రామచంద్రపురం కృతివెంటి పెర్రాజు పంతులు క్రీడా మైదానంలో సింథటిక్ బాస్కెట్ బాల్ కోర్టును అభిహృద్ధి చేస్తానని అందుకు కావలిసిన నిధులు సమాకూర్చే విధంగా కృషి చేస్తానన్నారు. అనంతరం పోటీలలో గెలిచిన క్రీడాకారులుకు మెడల్స్ తో పాటు శిల్డ్ మరియు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ బాస్కెట్ బాల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి, వివిద జిల్లాల బాస్కెట్ బాల్ కోచ్ లు, బాస్కెట్ బాల్ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

రంగ రంగ వైభవంగా ముగిసిన శరన్నవరాత్రులు

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : దేవీ నవరాత్రులు అనగానే రాష్ట్రంలో మొదటగా గుర్తుకు వచ్చేది అమలాపురం, పలు పందిళ్ళలో శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహించుకుని శనివారం భారీ ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించుకున్నారు అలాగే ఈదరపల్లి గ్రామం కృష్ణదేవరాయ వీధి లో శ్రీ ఉమా మహేశ్వర స్వామి వారి దేవాలయంలో దేవి శరన్నవరాత్రులు మ హెూత్సవములు అన్యం సత్యనారా యణ & టీమ్ పర్యవేక్షణలో ఘనంగా అక్టోబర్ 3న వాకాడ బాబులు వారి సతీమణి సత్యవతి దంపతుల చేతుల మీదగా కలశ స్థాపన తో ప్రారంభించుకుని ప్రతిరోజు ఆలయ అర్చకులు గణేష అర్చకత్వంలో, వేద పండితులతో. గణపతి పూజ, అమ్మవారి కుంకుమార్చన, నవగ్రహ పూజ, మహా చండీ యాగం ప్రతిరోజు ఒక అలంకరణతో శ్రీ ఉమాదేవి, శ్రీ బాల త్రిపుర సుందరదేవి, శ్రీగాయత్రీ దేవి, శ్రీ అన్నపూర్ణాదేవి, శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి ,శ్రీ మహాలక్ష్మి దేవి, శ్రీ సరస్వతి దేవి, శ్రీ కనకదుర్గాదేవి, శ్రీ శాకాంబరీ దేవి ,శ్రీ మహిషాసుర మర్దిని ఇలా పది రోజులు, పది అలంకారాలతో భక్తులకు దర్శనమిచ్చింది.

అదేవిధంగా శనివారం విజయదశమి సందర్భముగా సాయంత్రం సహస్ర దీపాలంకరణ, ధూప సేవ, శమిపూజ నిర్వహించి పాల్గొన్న భక్తులకు అమ్మవారి ప్రసాదముగా అమ్మవారి కుంకమ , జాకెట్లు, గాజులను ప్రసాదం తో పాటు భక్తులకు అందజేశారు ఆదివారం ఉదయం అమ్మవారికి ఉద్వాసన కార్యక్రమం నిర్వహించి భారీ ఊరేగింపుతో నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు

పార్లమెంటరీ కమిటీ సభ్యుడిగా

ఎంపీ గంటి హరీష్ బాలయోగి తొలి సమావేశం

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : కార్మిక, జౌళి, నైపుణ్యాభివృద్ధి శాఖల పార్లమెంటరీ కమిటీ సభ్యుడు గంటి హరీష్ మాధుర్ బసవరాజ్ బొమ్మై చైర్మన్ గా వ్యవహరిస్తున్న తొలి కమిటీ సమావేశానికి హాజరయ్యారు. సోమవారం పార్లమెంటులో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ హరీష్ బాలయోగి స్పందిస్తూ ప్రతిష్టాత్మక పార్లమెంటరీ కమిటీలో సభ్యుడిగా స్థానం దక్కించుకున్నాక తొలి సమావేశంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఆయన సూచనలతో రాష్ట్రంలోని యువత నైపుణ్యాభివృద్ధి సహా, చేనేత జౌళి రంగాల్లో రాష్ట్ర ప్రగతి కోసం కృషి చేస్తానని అన్నారు

ఐదవ వసంతంలోకి స్వర్ణాంధ్ర ఉచిత మొబైల్ అన్నదాన సేవలు

- ముఖ్య అతిథిగా హాజరైన రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాళం నరసింహారావు
- నాలుగేళ్లలో 6,30,000 మంది అవసరార్ధులకు అన్నదానం - డాక్టర్ గుబ్బల రాంబాబు
సేవలకు సర్వదా ప్రశంసలు - నిత్యాన్నదానం కొనసాగిస్తాం దాతల సహకారం కావాలి
- గుబ్బల రాంబాబు విజ్ఞప్తి

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మొబైల్ అన్నదాన సేవా కార్యక్రమం నాలుగేళ్లు పూర్తి చేసుకుని ఐదవ వసంతంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా పుష్కర ఘాట్ వద్ద జరిగిన అన్నదానం కార్యక్రమంలో రోటరీ రివర్ సిటీ క్లబ్ ప్రెసిడెంట్ నాళం. నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరై అవసరార్ధులకు భోజనం పంపిణీ చేశారు. ఇండియన్ బ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల ఆంధ్ర తెలంగాణ నాయకులు పప్పు వీరభద్ర రావు, స్వచ్ఛంద సేవకులు అనూప్ జైన్, అమీర్ భాయ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహా రావు మాట్లాడుతూ అవసరార్ధుల కోసం స్వర్ణాంధ్ర సేవా సంస్థ చేపట్టిన ఉచిత మొబైల్ అన్నదాన కార్యక్రమం నాలుగేళ్లు పూర్తి చేసుకుని ఐదో వసంతంలోకి అడుగు పెట్టడం సంతోషం కలిగిస్తోందన్నారు. స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వాహకుడు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు మాట్లాడుతూ కోవిడ్ సంక్షోభ సమయంలోనే లబ్దిదారుల అవసరార్థం ఈ కొత్త సేవా కార్యక్రమ రూపుదిద్దుకుందని చెప్పారు. తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, విశ్వగురు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ఇండియన్ ఐకాన్ అవార్డు, ఇండియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ తదితర సంస్థలు స్వర్ణాంధ్ర నిత్య అన్నదానాన్ని ప్రశంసిస్తూ రికార్డులు నమోదు చేశాయని రాంబాబు తెలిపారు. దీని కోసం 16722 మంది వాలంటీర్లు సహాయ సహకారాలు అందించారని, 9270 పని గంటలు వెచ్చించినట్లు రాంబాబు తెలిపారు. స్వర్ణాంధ్ర సేవా కార్యక్రమాలకు ఇతోదికంగా సహకారం అందిస్తున్న రాజమండ్రి నగర ప్రముఖులకు దాతలకు యావన్మందికి రాంబాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు స్వచ్ఛందంగా అన్నదాన వడ్డింపులో పాల్గొంటున్న సేవకులను రాంబాబు అభినందించారు.

పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా ఉప్పలగుప్తం మండలంలోని ఎన్.కొత్తపల్లి, వానపల్లిపాలెం, చిన్నగాడవిల్లి, పెద్దగాడవిల్లి, మునిపల్లి, ఉప్పలగుప్తం, గొల్లవిల్లి, సన్నవిల్లి గ్రామాల్లో శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు పలు సిసి రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

వైసిపి నాయుకున్ని పరామర్శించిన బిజెపి నాయకుడు



అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : ఇటీవల హైదరాబాదులో హృదయ సంబంధిత స్టంట్ వేయించుకొని హైదరాబాద్లో విశ్రాంతి తీసుకుంటున్న అమలాపురం వైఎస్ఆర్సిపి నాయకులు వంటెద్దు వెంకన్న నాయుడు ని పరామర్శించిన మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, బిజెపి జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు.

భారతదేశంలో ఈ.వి.ఎమ్ ఎన్నికలను బహిష్కరించాలి

- కార్పొరేట్ మాఫియా వున్నంతవరకు ఈ వి ఎమ్ లదే గెలుపు - ఈవిఎమ్లపై అన్ని రాజకీయ పార్టిలు ఒక వేదిక పైకి రావాలి - ఆంధ్రప్రదేశ్లో జరిగిన ఎన్నికలు సైతం ఈవిఎమ్ల మయాజాలమే - కార్పొరేట్ మాఫియా వున్నంతవరకు ఈవిఎమ్లదే గెలుపు.
- గతంలో ఒక కార్పొరేట్ రాజకీయ వ్యాపార పార్టీ ఈవిఎమ్ కుట్రను వాడుకుంది. నేడు మోడీ సర్కార్ వాడుకుంటుంది - మేడా శ్రీనివాస్, ఆరోపణ,

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ మరణం కూడా ఈవిఎమ్ కుట్రలో భాగమేనని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సందేహం వ్యక్తం చేసారు. ఒకప్పుడు ప్రజల నాడిని బట్టి ముందుగానే విశ్లేషకులు గెలుపు ఓటములు కోసం చెప్పగలిగేవారని, ఆ తరువాత ప్రజల్లో వ్యతిరేకత రాకుండా ముందస్తు సర్వేల పేరుతో ఓటర్లను వాస్తవాలను, జరిపిన కుట్రలను గమనించకుండా ప్రజలు దృష్టి మళ్ళించే విధంగా సర్వేలకు వ్యూహాత్మకంగా కుట్రలో భాగంగా బానిసలను చేసారని, నేడు పోటిలో వుంటున్న అన్ని కార్పొరేట్ రాజకీయ పార్టీలు ఓటర్లను ఓటుకు నోటుకు బానిసలుగా మార్చి ఈవి ఎమ్లను నిర్థిష్ట రాజకీయ పార్టి కనుసైగలో ఆపరేట్ చేసే పార్టి మాత్రమే విజయం సాధించే విధంగా అంతర్జాతీయ కార్పొరేట్స్ సాంకేతిక ప్రోగ్రాం డిజైన్ చేస్తారు. ఎన్నికల విజయాలను ప్రకటించిన తదుపరి ఓటర్లు అమ్ముడు పోయారానే నెపంతో వారి సొంత కార్పొరేట్ మీడియాల్లో బారిగా వార్తలు వ్రాయించటమే ఈ కుట్రలో ప్రధాన భాగం అని , నిజానికి ఓటరు పోటి చేసిన కార్పొరేట్ వ్యాపార రాజకీయ పార్టీల అభ్యర్దులందరు నుండి డబ్బు తీసుకునే విధంగా ఏక మార్గం చేసుకుంటారని , అలాంటప్పుడు ఈ వ్యాపార పార్టిల్లో ఒక్కరు మాత్రమే ఎలా గెలుస్తున్నారనే ఆలోచన ప్రజల్లో రాకుండా ఖరీదైన ప్రచార మధ్యమాల ద్వారా వాస్తవాలను భూస్థాపితం చేయటమే ఈ కుట్రలో ప్రధాన భాగమని, కార్పొరేట్ వ్యాపార రాజకీయ పార్టీల్లో అంతర్జాతీయ కార్పొరేట్ ఆశీస్సులు వున్నవారు మాత్రమే భారత్లో గెలిచే అవకాశాలు వుంటున్నాయని, ఎందుకంటే ఓటర్లు పోటిలో వున్న కార్పొరేట్ రాజకీయ పార్టి దారులందరు నుండి ఓటుకు నోటు తీసుకుంటారని, అందు చేత ఓటర్లను నమ్ముకుంటే గెలుపు సాధ్యం కాదని, ఓటుకు నోటు ముసుగులో ఈ వి ఎమ్ కుంభకోణాన్నే నమ్ముకుని భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తు భారతదేశ భవిష్యత్ ను అంతర్జాతీయ కార్పొరేట్ మాఫియాకు తాకట్టు పెట్టడమే భారత రాజకీయాలుగా నేడు నడుస్తున్నాయని, భారతదేశంలో ఈ వి ఎమ్ ఎన్నికలను ప్రజలు భహిష్కరించిన నాడే భారత్ అత్యంత సంపన్న దేశంగా అవతరిస్తుందని ఆయన ఆశాబావం వ్యక్తం చేసారు. దురదృష్ట వసాత్తు భారతదేశంలో సర్కార్ నేరలను చేదించగల నేర పరిశోధన సంస్థ లేకపోవటం భారతీయులను వెంటాడుతున్న తీవ్ర ఘోష అని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తీవ్ర ఆవేదన చెందారు. ఈ సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు . ఈ సమావేశంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ సిమ్మా దుర్గారావు, దూడ్డే త్రినాద్,ఎమ్ డి హుస్సేన్,వర్ధనపు శరత్ కుమార్,వల్లి శ్రీనివాసరావు, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్,బసా సోనియా,ఆకుల మణి కాంత్ బత్తెన శివన్నారాయణ,దోషి నిషాంత్, నాగూరు అన్నపూర్ణ,మాసా లక్ష్మి, మాసా రత్న కుమారి,నాగూరు దుర్గ, సుంకర వెంకట భాస్కర రంగారావు, అడపా దేవుడు తదితరులు పాల్గొన్నారు.

22 ఏళ్ల తర్వాత

కలుసుకున్న పూర్వ విద్యార్థులు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఎఇ ఎల్ సి షాడె ఇంగ్లీషు మీడియం స్కూలు 2002 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు 22ఏళ్ళ విరామం తర్వాత కలుసుకున్నారు. ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు స్థానిక హెూటల్ ఆనంద్ రీజెన్సీ కాటన్ హాలులో ఆత్మీయ వాతా వరణంలో సాగిన ఈ భేటీలో ఆనాటి మధురస్మృతులను నెమరు వేసుకుంటూ సందడి చేసారు. అప్పుడు పదవ తరగతి చదివిన 30మంది విద్యార్థులు సాఫ్ట్ వేర్ తదితర రంగాల్లో రాణిస్తూ బెంగుళూరు, కోల్ కత్తా, హైదరాబాద్, చెన్నై తదితర ప్రాంతాల్లో స్థిరపడ్డారు. ఉపాయధ్యాయులు చక్కగా పాఠాలు చెప్పడం వల్లనే మంచి స్థానంలో ఉన్నామని గుర్తు చేసుకుంటూ బ్యాచ్ మేట్స్ ఆనంద్‌రాజ్, అనిల్, విజయ్, శ్రీకర్, స్వాతి, సురేఖ, నవ్య తదితరులు పర్యవేక్షణలో ఉపాధ్యాయులు విజయకుమారి, నిర్మల కుమారి, పద్మలత, సరిత, సుధలను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు.

శ్రీ సాయి కనకదుర్గ ఆలయంలో

జిల్లా జడ్జి గంధం సునీత ప్రత్యేక పూజలు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని కోరుకొండ రోడ్డులోని శ్రీ సాయి కనకదుర్గ ఆలయంలో జిల్లా జడ్జి గంధం సునీత ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు దుద్దిపూడి శ్రీనివాస్,పద్మావతి,మాజీ కార్పొరేటర్లు కంటిపూడి పద్మావతి శ్రీనివాస్, జవ్వాది మురళీకృష్ణ, విజయలక్ష్మి,జొన్నాడ వీర వెంకట సుబ్బారావు, శ్రీదేవి,ఆకుల రాజు, జొన్నాడ దుర్గ, పినిశెట్టి సుబ్బరాజు, సత్తిసత్య నారాయణ,కాలెపు రవి, రాయుడు,మార్నిడి బాల, సుభాషిణి, పద్మావతి, దేవి,రాజీ, వి.భీమశంకర్, బి.సురేష్, బ్యాంకు వెంకటేశ్వరరావు, బ్యాంకు సత్యనారాయణ, భీమవరపు వెంకటే శ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జి.యన్
సాయిబాబాకు నివాళులు

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : అనారోగ్య కారణాలతో శనివారం మృతి చెందిన అమలాపురం వాసి ప్రొఫెసర్ గోకరకొండ నాగ సాయిబాబా మృతి పట్ల గంగు మళ్ళ కాశీ అన్నపూర్ణ శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో సాయిబాబా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి,ఆయన భార్య వసంత కుమార్తె మంజీర సొదరుడు రాందేవ్ లను ఓదార్చారు.ఆదివాసి సమస్యలను పరిష్కరించేందుకు,మానవ హక్కుల పరిరక్షణ కోసం సాయిబాబా చేసిన సేవలను కొనియాడారు. ఆయన గొప్ప విద్యావేత్త, రచయిత, ఉద్యమ కారుడు అని అన్నారు. వైద్య విద్యార్థుల ప్రయోజనార్థం ఆయన కళేబరాన్ని గాంధీ వైద్య కళాశాలకు అప్పగించటం కూడా గొప్ప విషయమని శ్రీనివాస్ అన్నారు.

అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు

కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం, కూనవరం గ్రామంలో శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీ విజయ దుర్గామాత ఆలయంలో నెలకొల్పిన అమ్మవారికి ఆదివారం రోజు సాయంత్రం న నవరాత్రులు ముగిసిన సందర్భంగా అమ్మవారి ఊరేగింపు అంగరంగ వైభవముగా డప్పు వాయిద్యాల నడుమున గ్రామంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు శాఖా వెంకట్రావు భవాని, భవానీలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చంద్రబాబు, పవన్ కల్యాణ్‌తోనే గ్రామీణ అభివృద్ధి

- నియోజకవర్గలో రూ.15 కోట్లతో అభివృద్ధికి శ్రీకారం - రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంఖుస్థాపనలు
- కాంక్రీట్ సిమెంట్ రోడ్లకు రూ. 10,00,00,000 - తారు రోడ్ల నిర్మాణానికి రూ. 5,00,00,000
- పల్లె పండుగలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత (2019 - 2024 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ) ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఏవిధమైన అభివృద్ధి పనులను చేపట్టలేదని, ప్రజాభివృద్ధి కుంటుపడిందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. ఆ ప్రభుత్వం పల్లెల ప్రగతిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా పంచాయతీలను నిర్వీర్యం చేసిందని, సర్పంచులకు విధులు లేకుండా చేసి వారిని ఉత్సవ విగ్రహాలుగా గత ప్రభుత్వం మార్చిందని ఎమ్మెల్యే వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అమలు చేస్తున్న పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలంలో వివిధ అభివృద్ధి పనుల నిర్మాణాలకు ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో సోమవారం శ్రీకారం చుట్టారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోని కాంపోనెంట్ నిధులతో మండలంలోని దిగువశివాడలో రూ. 8,00,000, గంగవరంలో రూ. 8,00,000, బలరాంపురంలో రూ. 10,00,000 లతో నిర్మించనున్న కాంక్రీటు సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమి పూజలు చేసి, టెంకాయలను కొట్టి పనులను ప్రారంభించారు. అలాగే గంగవరంలో ఏర్పాటు చేసిన చేతి పంపునకు కూడా టెంకాయను కొట్టిన ఎమ్మెల్యే దానిని ఆ గ్రామ ప్రజలకు అంకితం ఇచ్చారు. ఈ సందర్భంగా బలరాంపురం గ్రామంలో ప్రజా సమూహాలను, మీడియాను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. ఎమ్మెల్యే ఇంకా తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ... రాష్ట్రంలో ఎన్.డి.ఏ. నేతృత్వంలో (2024 జూన్ 12 న) కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ పాలనలోనే అభివృద్ధి గాడిలో పడిందన్నారు. పల్లెలు అభివృద్దే ప్రధాన లక్ష్యంగా మన ప్రభుత్వం ముందుకు అడుగులను వేస్తోంది అన్నారు. ఈ నాలుగు నెలల కాలం నుంచీ మన ప్రభుత్వం ప్రాధాన్యత ప్రకారం వివిధ అభివృద్ధి పనులను చేపడుతూ వస్తోందని, ఈ విషయం మీ అందరకూ తెలుసని ఆమె వివరించారు. ఓ మంచి (ఎన్.డి.ఏ) ప్రభుత్వాన్ని ఎన్నుకున్నామన్న ధైర్యంతో ఈ నాలుగు నెలల కాలంలో ప్రజలు ఉన్నారని ఆమె పేర్కొన్నారు. ఈ 2024-2025 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి హామీ పథకంలో రూ. 4,500 కోట్లతో అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపడుతున్నదని, ఈ నిధులతో 8,00,000 కుటుంబాలకు 100 రోజుల చొప్పున మొత్తం మీద 25.50 కోట్ల పని దినాలను కల్పించడానికి ప్రభుత్వం సంకల్పించిందని, అందుకు గాను ఆగస్టు 23 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలను నిర్వహించి పనులకు గ్రామ సభల నుంచి ప్రభుత్వం ఆమోదం తీసుకున్నదని ఎమ్మెల్యే వివరించారు. ఈ విధంగా ఉపాధి హామీ పథకం నుంచి మన నియోజకవర్గానికి మంజూరైన నిధుల్లోంచే మన నియోజకవర్గం మొత్తం మీద రూ. 10,00,00,000 లతో కాంక్రీటు సిమెంట్ రోడ్లను, మరో రూ. 5,00,00,000 లతో తారు రోడ్లనూ నిర్మించ నున్నామనీ, ఇప్పుడు ఆ పనులను చేపట్టేందుకే 14 నుంచి 20 వ తేదీ వరకూ నిర్వహిస్తోన్న ఈ పల్లె ప్రగతి - పంచాయతీ వారోత్సవాల్లో మనం శంఖుస్థాపన చేస్తున్నామని ఎమ్మెల్యే సత్యప్రభ సవివరంగా చెప్పారు. ఇటువంటి అభివృద్ధి కోసమే గ్రామ ప్రజలు ఐదేళ్లుగా ఎదురు చూస్తూ ఉన్నారనీ, ఈ పల్లె వారోత్సవాల్లోనే వాన నీటి సంరక్షణ కందకాల తవ్వకం (ఇంకుడు గుంటల నిర్మాణం), అలాగే రాబోయే రోజుల్లో పశువుల షెడ్ల నిర్మాణం వంటి మరిన్ని అభివృద్ధి పనులను నియోజకవర్గంలో వేగవంతంగా పూర్తి చేస్తాం అన్నారు. ఈ అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపును ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఎమ్మెల్యేకు ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఘన స్వాగతం పలికింది. మహిళా మణులు ఎమ్మెల్యేకు మంగళహారతులు ఇచ్చి, శాలువాలను కప్పి, ఘన పౌర సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి మండల ప్రజా పరిషత్తు అధ్యక్షురాలు గంటిమళ్ళ రాజ్యలక్ష్మి, మండల పరిషత్తు అభివృద్ధి అధికారి గెరగా శివరామకృష్ణయ్య, మండల ఉపాధిహామీ పథకం ఏపీఓ. దాట్ల సురేష్, మండల ఎఫ్.ఏ.సి. ఈవోపీఇర్డీ, రౌతులపూడి 1 సచివాలయం గ్రేడ్ 1 కార్యదర్శి చెన్నమశెట్టి శ్రీరామ చంద్రమూర్తి, పంచాయతీ రాజ్ ఏఈ. మురళి, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పైలా సాంబశివరావు, పెద్ద సంఖ్యలో ఎన్.డి.ఏ. శ్రేణులు, అధికారులు పాల్గొన్నారు.

క్వాలిటీ వైద్యం గల న్యూరో స్టార్
మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభోత్సవంలో సీనియర్ డాక్టర్లు

కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడలో నూతనంగా ప్రారంభించిన న్యూరో స్టార్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో వివిధ రాజకీయ నేతలు, నగర ప్రముఖులు సందడి చేశారు. ఆదివారం కాకినాడ నాగమల్లి తోట జంక్షన్లో ఉన్న న్యూరో స్టార్ ఆసుపత్రిలో వివిధ రకాల ఆధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన ఆసుపత్రి విభాగాలను పలువురు నేతలు ప్రారంభించారు. వీరికి ఆసుపత్రి అధినేత డాక్టర్ జ్యోతుల సతీష్ సాదరంగా ఆహ్వానించి ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన యంత్రాలను, పరికరాలను వివిధ విభాగాలను దగ్గరుండి చూపించారు. ఆసుపత్రిని సందర్శించిన వారిలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పౌరసరఫరాల శాఖ చైర్మన్ తోట సుధీర్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం తనయుడు సందీప్, సీటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఎస్ లావణ్య కుమారి, నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, గున్నం చంద్రమౌళి, మోకా ఆనంద్ సాగర్, తుమ్మల బాబు, నున్న దొరబాబు, చోడే సురేష్, డాక్టర్లు ఐవి రావు, ఎం బి ఆర్ శర్మ, ఏఎస్ కామేశ్వరరావు, ఎం అశోక్, యం రాఘవేంద్రరావు, మాకినీడి వీర ప్రసాద్, తదితరులు హాజరయ్యారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

కాకినాడ క్రైమ్, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు 50 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియజేశారు ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన ఎంజేవి భాస్కరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్స్, మూడు నేర చట్టాల రద్దుకై, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై రాష్ట్ర స్థాయి సదస్సు

పోస్టర్, కరపత్రం ఆవిష్కరణ!

కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ : ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఆంధ్రప్రదేశ్లోని రెండు ఐఎఫ్టియు సంఘాలు ఉమ్మడి రాష్ట్ర స్థాయి సదస్సు ఈనెల 18న విజయవాడలో జరుపుతున్నాయి. ఈ సదస్సు జయప్రదం కోసం వేసిన పోస్టర్లు, కరపత్రా లను సోమవారం సాయంత్రం ఐఎఫ్టియు జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు, మూడున్నర చట్టాలు రద్దు చేసే వరకు, ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణ నిలిపివేసే వరకు తమ పోరాటం సాగుతుందని, విశాఖ ఉక్కు ప్రైవేటు కరణ ఆపాలని, అంగన్వాడి, ఆశ, మిడ్ డే మీల్ వంటి స్కీం వర్కర్లందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రతి కార్మికునికి నెలకు 26వేల రూపాయలు జీతం చెల్లించాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలులోకి తెచ్చి, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, భవన నిర్మాణరంగ బోర్డు ద్వారా కార్మికుల సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు కే.నరసింహ, బొడ్డు సత్యనారాయణమూర్తి, పి.నాగేశ్వరరావు, రాఘవ, ఎల్లారావు, రాజేష్, నూకరాజు, అనూక్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశాఖ పరిధిలోకి
హెల్త్ సెక్రటరీలను తీసుకు రావాలని ధర్నా

కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ : యునైటెడ్ మెడికల్ & హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ, వార్డు హెల్త్ సెక్రటరీలను వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోకి తీసుకురావాలని కోరుతూ కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద సచివాలయ ఏఎన్ఎంలు ధర్నా నిర్వహించి, డి ఎం హెచ్ఓకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏపీ యునైటెడ్ విలేజ్ అండ్ వార్డ్ హెల్త్ సెక్రటరీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నీరజ, నాగ వరలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభారాణి, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రతన్ రాజు మాట్లాడుతూ, కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలిచిన సచివాలయ ఏఎన్ఎంలను తక్షణమే ఆరోగ్య శాఖపరిధిలోకి తేవాలని, హెల్త్ ఎంప్లాయిస్‌కి అమలు చేసే 35 క్యాజువల్ లీవ్స్ ఏఎన్ఎంలు కూడా అమలు చేయాలని, 60 రకాల మొబైల్ యాప్స్‌లో పనిచేస్తున్న భారాన్ని తగ్గించాలని, గ్రౌండ్ లెవెల్ లో పనిచేసే ఏఎన్ఎం లకు ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఇచ్చినట్టుగా అన్నిచోట్ల వేసే అవకాశం లేదా బయోమెట్రిక్ పద్ధతికి వెసులుబాటు కల్పించాలని, యూనిఫాం అలవెన్స్, వ్యాక్సిన్ క్యారియర్ ట్రాన్స్ పోర్ట్ అలవెన్సులు ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంతాలలోని పి.హెచ్.సి, సి.హెచ్.సిలలో ఏఎన్ఎంలకు రాత్రి షిఫ్టులు వేయడం మానుకోవాలని, జిఎన్ఎమ్ ట్రైనింగ్ పూర్తయిన వారికి ఎం.పి.హెచ్.ఏ (ఎఫ్) ప్రమోషన్లు కల్పించాలని, ఏఎంఎం జాబ్ చార్ట్ ప్రకారం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటలలోపు మాత్రమే పని చేయించాలని, ఆదివారాలు పండుగ సెలవుల్లో డ్యూటీలు వెయ్యరాదని, సెలవు మంజూరు సులభతరం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకట్ల శ్రీనివాసరావు ఎండి.ఇబ్రహీం, సిహెచ్. ఉషా, బి.రాణి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నూతన అధికారులను కలిసిన సీపీఎం నాయకులు

కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ : నూతనంగా మండలంలో భాద్యతలు చేపట్టిన తహసీల్దార్, కే. శ్రీనివాసరావు మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ లత శ్రీ ని కలిసి స్వాగతం పలికారు సీపీఎం ప్రజా ప్రతినిధులు, మరియు నాయకులు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడే ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, మండల కార్యదర్శి పాయం సీతారామయ్య, వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య సర్పంచులు మడకం నాగమణి, సోడే శంకర్, ఎంపీటీసీ ధర్ముల అమ్మాజి,నాయకులు తలగాని నాగరాజు, తాళ్లూరి శ్రీనివాసరావు, మడెం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలు కేటాయింపు

కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లాలో ఉన్న 155 మద్యం దుకాణాలను సోమవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డ్రా తీసి గెలుపొందిన వారికి పాటదారుల ఆధ్వర్యంలో అప్పగించారు. కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఆధ్వర్యంలో వీటిని డ్రాలో గెలుపొందిన వారికి అప్పగించారు మొత్తం 155 దుకాణాలకు గాను 3332 దరఖాస్తులు రాగా వారిలో డ్రా నిర్వహించి విజేతలకు దుకాణాలను అందించారు. డ్రాలో సొంతం చేసుకున్న వారిని కాకుండా మరో ఇద్దరిని డ్రా ద్వారా తీశారు. మొదటి వారు గెలుపొందినా వారు సకాలంలో నగదు చెల్లించని కారణం వంటి ఏమైనా వైదొలిగితే మిగిలిన ఇరువురిలో ఒకరికి అవకాశాన్ని వచ్చే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు ఇంకా ఈ కార్యక్రమంలో జెసి రాహుల్ మీనా, డిఆర్ఓ డాక్టర్ బి తిప్పే నాయక్, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు, ఎక్సైజ్ శాఖ ఏసి వీ రేణుక, డీసీ వై చైతన్య మురళి, ఎక్సైజ్ సూపర్నెంట్ ఎం కృష్ణకుమారి తదితర ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు. మద్యం దుకాణాల కేటాయింపు సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం సందడిగా నిలిచింది.

పలు ఆలయాలకు బదిరెడ్డి

5లక్షల రూపాయల భారీ విరాళాలు

కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్: కోరుకొండ జనసేన పార్టీ మండల గౌరవ అధ్యక్షులు బదిరెడ్డి సత్యనారాయణమూర్తి (దొర) కోరుకొండలోని వివిధ ఆలయాలకు ఐదులక్షల రూపాయల విరాళాన్ని ఆయా ఆలయకమిటీ సభ్యులకు అందజేశారు. ఆదివారం కోరుకొండ శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణమండపంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి తనకాల నాగేశ్వరరావు చేతుల మీదుగా స్వర్గీయ బదిరెడ్డి కృష్ణవేణి, తనతండ్రి స్వర్గీయ తేలు నారాయణమూర్తి జ్ఞాపకార్థం కోరుకొండ శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, అమ్మవార్ల నూతన విగ్రహాల నిమిత్తం నాలుగులక్షల రూపాయలను బదిరెడ్డి సత్యనారాయణమూర్తి తులసి దంపతులు తనకాల చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులు కటకం సత్యనారాయణ, కోలా వీరేష్‌లకు అందజేశారు. అదేవిధంగా వడ్డీలపేటలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయా నికి బదిరెడ్డి దొర, తులసి దంపతులు 50వేల రూపాయలు ఆలయకమిటీ సభ్యులు అందజేశారు. వాడిల పేటలో నూతనంగా నిర్మించిన పోలేరమ్మ ఆలయానికి బదిరెడ్డి దొర తులసి దంపతులు 50వేల రూపాయల నగదు ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి తనకాల నాగేశ్వరరావు, బిజెపి సీనియర్ నాయకులు ఏపీఆర్ చౌదరి, సర్పంచ్ కర్రి లక్ష్మీసరోజ గణేష్, మాజీ సర్పంచ్ కటకం అన్నపూర్ణాచలం, అడపా వీరబాబు, సుంకర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి వాసంశెట్టి సుభాష్

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : పాత బందారు లంక గ్రామంలో వేంచేసి ఉన్న భువనేశ్వరి సమేత త్రయంబకేశ్వర స్వామి వారి ఆలయ సన్నిధిలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మంత్రికి శ్రీశైల దేవస్థాన మాజీ ట్రస్టీ పాలకవర్గ సభ్యులు చింతా శంకరమూర్తి ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు పిచ్చిక శ్యామ్, గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత, ఏడుకొండలు, చింతా అత్తలింగం గారు కాశిన బాబి, బొక్కా పార్థసారథి, గుత్తులు సురేష్ బొంతు శ్రీను గుత్తుల డియార్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మెట్టప్రాంత అభివృద్ధికి

తనకాల సేవలు సేవలు అద్వితీయం : బత్తుల

కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్: మెట్టప్రాంత అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెదేపా రాష్ట్ర కార్యదర్శి తనకాల నాగేశ్వరరావు సేవలు ఎనలేనివని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెదేపా రాజానగరం నియోజకవర్గం ఇంచార్జ్ బొడ్డు వెంకట రమణ చౌదరి ప్రశంసించారు. ఆదివారం కోరుకొండ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణమండపంలో ఎన్డీఏ ఆధ్వర్యంలో భగీరథ విశిష్ట సేవా పురస్కార అవార్డు గ్రహీత తనకాల నాగేశ్వరరావును శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ కోరుకొండ సీతానగరం గోకవరం మండలాల మెట్టప్రాంతాల్లో త్రాగునీరు, సాగునీటి కోసం ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారిని, తెలుగుదేశం పార్టీ హయాంలో ఈ మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ కోర్పు వెంకట రామకృష్ణ తదితరులు ఆధ్వర్యంలో తనకాల విశేషంగా కృషి చేసి తారకరామ “రామవరపు ఆవ” ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టి మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి త్రాగునీరు, సాగునీరు కష్టాలను ప్రజలకు తొలగించారన్నారు. దానిని స్ఫూర్తిగా తీసుకొని భూపతిపాలెం, పుష్కర వంటి ఎత్తిపోతల పథకాలకు నాందిగా నిలిచిందన్నారు. అటువంటి వ్యక్తికి భగీరథ విశిష్ట సేవపురస్కారం తన కాల కీర్తిని మరింత విస్తరింపచేసింద న్నారు. వెంకటరమణ చౌదరి మాట్లాడు తూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతూ రాజానగరం నియోజకవర్గంలోని అన్ని సమస్యలపై అవగాహన ఉన్న ఏకైక నాయకుడు తనకాల అని కొనియాడారు.

అనంతరం ఎన్డీఏ ఆధ్వర్యంలో బత్తుల బలరామకృష్ణ, బొడ్డు వెంకటరమణ చౌదరి చేతుల మీదుగా తనకాలకు గజమాలవేసి, పూల కరీటంతో సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బత్తుల సతీమణి వెంకట లక్ష్మి, ఎన్డీఏ నాయకులు ఏపీఆర్ చౌదరి, గంగిశెట్టి చంటిబాబు, అడపా వీరబాబు, బదిరెడ్డి దొర, కటకం చలం, కర్రీ వీర గణేష్, అమృతరావు, మద్దాల రమణ, అడ్డాల శ్రీను, డాక్టర్ అడపా శ్రీనివాస్, మద్దిపాటి రజిని తదితరులు పాల్గొన్నారు.

రాజమండ్రిలో వాస్కులర్ సమస్యలకు

అందుబాటులోకి చిరంజీవి హాస్పిటల్స్

- సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు,డాక్టర్ రమేష్ కిషోర్ చేతుల మీదుగా ప్రారంభం

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: అధునాతన మెరుగైన వైద్య సేవలు హైదరాబాద్ ముంబై తరహాలో రాజమండ్రిలో మొదలుపెట్టామని ఈ సందర్భంగా చిరంజీవి హాస్పిటల్ వ్యవస్థాపకులు సంజీవ రావు మీడియాతో తెలిపారు. రాజమండ్రి దానవైపేటలో చిరంజీవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన ఆదిరెడ్డి వాసు, డాక్టర్ రమేష్ కిషోర్ శిరికి మీడియాతో మాట్లాడుతూ ఈ విధంగా అన్నారు వాస్కులర్ సమస్యతో బాధ పడుతున్న బాధితులకు ఊరట కలిగించే విధంగా మన రాజమండ్రిలో చిరంజీవి హాస్పిటల్ ప్రారంభించడం ఆనందంగా ఉందని సామాన్య ప్రజలకు అందుబాటులో డాక్టర్స్ ఉంటారు అని తెలిపారు.

సీతానగరం మండలం మహిళా సాధికార కమిటీని

ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం మహిళా సాధికార కమిటీని రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ మహిళ సాధికార కమిటీ సీతానగరం మండల అధ్యక్షురాలుగా గోకాడ సత్యవతి, ఉపాధ్యక్షురాలుగా కందికట్ల అరుణ కుమారి, వనము వెంకటలక్ష్మి, రాయపాటి పార్వతి, పెదమల్లు ధనలక్ష్మి దేవి, గోపిశెట్టి అనంత నాగ సత్యవతి దేవిని ఎంపిక చేశారు.

నడిపల్లి వారి వివాహ వేడుకలో

పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల

సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా కాతేరు గ్రామం వేంకటాద్రి ఫంక్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా జరిగిన నడిపల్లి వారి వివాహ వేడుకకు నడిపల్లి సూర్యారావు గారి ప్రత్యేక ఆహ్వానం మేరకు రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వేడుకలో పాలోని నూతన వధూవరులు “చిట్టిదుర్గ – హేమంత్” లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైకాపా నాయకుడు ఎన్వీ శ్రీను మహిళపై దాష్టీకం

- ఎన్వీ శ్రీనును కఠినంగా శిక్షించాలి - అప్పుగా ఇచ్చిన సొమ్మును తిరిగి ఇవ్వమంటే మాపై దాడి చేశారు

- ఎన్వీ శ్రీనుపై ప్రకాశంనగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం - కేసు తీసుకోవద్దంటూ మాజీ ఎంపీ భరత్ రామ్ ఫోన్ చేశారు

- మాకు న్యాయం కావాలి... మా డబ్బులు మాకు ఇప్పించాలి - బాధితురాలు యాంకర్ కావ్య శ్రీ డిమాండ్



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ముఖ్య అనుచరుడు, వైకాపా ట్రేడ్ యూనియన్ నాయకుడు పన్వీ శ్రీనుని కఠినంగా శిక్షించాలని యాంకర్ కావ్య శ్రీ డిమాండ్ చేశారు. అప్పుగా ఇచ్చిన సొమ్మును తిరిగి అడిగినందుకు ఎవ్వీ శ్రీను తనపైనా, తన తండ్రి నాగరాజుపైన దాడి చేశాడని బాధితురాలు కావ్య శ్రీ వాపోయారు. ఈ మేరకు ది రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో రాజమండ్రి పార్లమెంట్ తెలుగు మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, నగర మహిళ కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ముఖ్య అనుచరుడు, వైకాపా ట్రేడ్ యూనియన్ నాయకుడు పన్వీ శ్రీనుని కఠినంగా శిక్షించాలని యాంకర్ కావ్యశ్రీ డిమాండ్ చేశారు. అప్పుగా ఇచ్చిన సొమ్మును తిరిగి అడిగినందుకు ఎవ్వీ శ్రీను తనపైనా, తన తండ్రి నాగరాజుపైన దాడి చేశాడని బాధితురాలు కావ్య శ్రీ వాపోయారు. ఈ మేరకు ది రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో రాజమండ్రి పార్లమెంట్ తెలుగు మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, నగర మహిళ కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎన్వీ శ్రీనివాస్ తనయుడు అభిలాష్‌కు 3 సంవత్సరాల క్రితం అప్పుగా నగదు ఇవ్వడం జరిగిందన్నారు. అవి తిరిగి ఇవ్వాలంటూ దాదాపు 30సార్లకు పైగా నగదు కోసం వారి చుట్టూ తిరిగామన్నారు. నగదు ఇవ్వాలని గట్టిగా అడిగానని తనపైన తన తండ్రి నాగరాజుపై దాడి చేసారని వాపోయారు.అప్పు అడగటానికి వెళ్ళిన ప్రతీ సారి ఎన్వీ శ్రీను చెప్పే మాటలను రికార్డు చేయడం జరిగిందన్నారు. అయితే ఆదివారం సమస్య చేజరిపోవడంతో వీడియో రికార్డింగ్ చేయడం జరిగిందన్నారు. ఒక పార్టీలో ఒక నాయకుడి స్థాయిలో ఉండి, అహంకారం, బలుపుతో దాడి చేశాడని ఆరోపించారు. అతను ఇలా దాడి చేస్తారని అసలు ఊహించలేదన్నారు. అప్పు విషయమై మాజీ ఎంపీ భరత్‌నీ కూడా గతంలో అనేక మార్లు మాట్లాడడం జరిగిందన్నారు. ఆ సమయంలో ఎన్వీ శ్రీను కాంగ్రెస్ పార్టీలో ఉండే వారని, వైయస్ఆర్ సీపీలో శ్రీనివాస్ చేరిన తరువాత మాజీ ఎంపీ భరత్‌ను కలిసి వాగోడు విన్నవించినా ఆయన స్పందించలేదన్నారు.ఎన్వీ శ్రీనివాస్ వెనుక ఓట్లు ఉన్నాయని మాజీ ఎంపీ భరత్ మిన్నకుండి పోయారన్నారు. అయితే దాడి జరిగిన తరువాత ప్రకాశ్ నగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు తాము వెళ్లగా విషయం తెలిసి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తిరిగి మాపైనే కేసు పెట్టమనడం గమనార్హమన్నారు. ఎన్వీ శ్రీనివాస్ తనయుడు అభిలాష్ తన అమ్మకు ఆరోగ్య సమస్య అని చెప్పగా స్నేహితుడన్న భావంతో 3 లక్షలు నగదు అప్పు ఇచ్చానని వివరించారు. 3 లక్షలు నగదు ఇచ్చి ఖాళీ పేపర్లపై సంతం, చెక్కులు తీసుకున్నానని తెలిపారు. మాలే విజయలక్ష్మి, కోసూరి చండీప్రియ మాట్లాడుతూ ఎన్వీ శ్రీనుకి మహిళపై దాడి చేసే పొగరు, ధైర్యం,బలుపు ఎక్కడ నుండి వచ్చిందో అర్థం కావడం లేదన్నారు. వైకాపా నాయకులంతా తాము ఇంకా అధికారంలోనే ఉన్నామన్న భ్రమలోంచి బయటకు రావాలన్నారు. ఇప్పుడున్నది కూటమి ప్రభుత్వమని మహిళలకు అన్యాయం జరిగితే సహించేది లేదన్నారు. శ్రీనివాస్ అహం తగ్గేలా పోలీసులు శిక్షించాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వంలో బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు.బాధితురాలికి తెలుగు మహిళలమంతా మద్దతుగా ఉంటామని ఆమెకు న్యాయం జరిగే వరకూ ఆమెకు అండగా ఉంటామని, ఈ విషయమై ఖచ్చితంగా హోంమంత్రి అతనితను కలుస్తామన్నారు. మీడియా సమావేశంలో తెలుగు మహిళలు బోను ఈశ్వరి,శ్రీలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శ్రీషిర్డి సాయిరామ మందిర్‌లో

శరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపులో భారీ అన్నసమారాధన

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: రాజమహేంద్రవరం స్థానిక తిలక్‌రోడ్‌లో వేంచేసియున్న శ్రీ షిర్డి సాయిరామ మందిర్‌లో శ్రీ దేవి శరన్నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.నవరాత్రుల్లో అమ్మవారికి ఉదయం, సాయంత్రం కుంకుమ పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. విజయదశమి పర్వదినాన ఆలయ ప్రాంగణములో భారీ ఎత్తున అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ప్రారంభించారు. భారీ అన్నసమారాధన కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి ఇందుకూరి రామరాజు మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్డీఏ ఆధ్వర్యంలో ‘పల్లె పండుగ’ పేరుతో గ్రామ స్వరాజ్య స్థాపన : బత్తుల

- జాతిపిత మహాత్మగాంధీ కలలకు సాకారం

కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎన్డీఏ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేసేందుకు పల్లె పండుగ కార్యక్రమం పేరుతో పెద్ద ఎత్తున పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. సోమవారం రాజానగరం మండలంలోని నరేంద్రపురం, కొత్త వెలుగు బంధ, సీతారాంపురం, పాత వెలుగుబంధ తదితర గ్రామాల్లో ఎన్డీఏ నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నరేంద్రపురంలో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామి వారికి ఎన్డీఏ నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాంపురం, పాత వెలుగుబంధ, నరేంద్రపురం, కొత్త వెలుగుబంధ తదితర గ్రామాల్లో ఎన్డీఏ నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా గాలికి వదిలేసి, ప్రజలకు నరకం చూపించిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న “గ్రామ స్వరాజ్య” స్థాపనకు నాంది పలుకుతూ పల్లె పండుగ పేరుతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుందన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 వేల పనులకు గ్రామసభల ద్వారా ప్రాధాన్యత పనులను గుర్తించి ఆమోదం తెలుపుతూ సుమారు 4,500 కోట్ల రూపాయల నిధులతో 2025 జనవరి నాటికి పూర్తి చేయాలన్న సంకల్పంతో పనులకు శ్రీకారం చుట్టామన్నారు. గ్రామాల్లో జరుగుతున్న పనులను ప్రజలు పర్యవేక్షించి, పనులను సకాలంలో పూర్తి చేయడానికి అధికారులకు సహకరించాలన్నారు. ప్రతి గ్రామంలో ఎన్డీఏ నాయకులకు ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ పూల వర్షం కురి పించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు బొడ్డు వెంకటరమణ చౌదరి, నీరుకొండ వీరన్న చౌదరి, ఎంపీడీవో ఝాన్సీ, గంగిశెట్టి చంటిబాబు, నూనె వెంకన్న, చిట్టిప్రోలు పద్దరాజు, మైరెడ్డి గంగాధర్, సత్తిబాబు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం నూతన పాలసీ దరఖాస్తు అభ్యర్థులను లాటరీ పద్ధతిలో ఎంపిక

- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా పరిధిలో నూతన మద్యం పాలసీ 2024-2026 ప్రకారం లాటరీ పద్ధతిలో షాపు లకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రం ప్రాంగణంలో సోమవారం ఉదయం నుంచి మద్యం దుకాణాల లాటరీ పద్ధతిని కలెక్టరు ప్రశాంతి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మీడియాతో మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలో ప్రభుత్వం ప్రకటించిన మద్యం నూతన పాలసీ విధానంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులని లాటరీ పద్ధతిలో ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకం చేపట్టటం జరుగుతున్నట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్ధతిలో ప్రక్రియని నిర్వహిస్తున్నట్లు కలెక్టరు తెలిపారు. జిల్లా పరిధిలో 125 షాపులు కోసం అభ్యర్థులు చేసుకున్న 4384 దరఖాస్తులు రాష్ట్రంలో మూడోవ స్థానంలో జిల్లా నిలిచిందని, సగటున ఒక్కో షాపు కోసం 35 దరఖాస్తులు వెయ్యడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ అనుసరించి తొలుత రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలోని షాపుల లాటరీ ప్రక్రియ ప్రారంభం చేశామన్నారు. తదుపరి మండలాలు , మున్సిపాలిటీ వారీగా అక్షర క్రమంలో మండలాల వారీగా లాటరీ పద్ధతిలో షాపులు కేటాయింపు జరపనున్నట్లు పేర్కొన్నారు. లాటరీ పద్ధతిలో మొదటి వ్యక్తి కేటాయింపు జరపడంతో పాటుగా నిర్ణీత కాల వ్యవధిలో ఫీజ్ చెల్లించని యెడల తదుపరి మరో ఇద్దరు పేర్లని కూడా లాటరీ పద్ధతిలో ఎంపిక చేసిన రిజర్వ్ చేయడం జరిగిందన్నారు.ఈ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ఎక్సైజ్ , రెవిన్యూ పోలీసులు అధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యడం, దరఖాస్తు చేసుకున్న వ్యక్తుల మాత్రమే లోపలికి అనుమతిస్తున్నట్లు కలెక్టరు ప్రశాంతి పేర్కొన్నారు.జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు షాపులు వారీగా బిడ్స్ వేసిన వారికి ఒక నెంబర్ కేటాయించి, టోకెన్ జారీ చేసి, వారిని మాత్రమే హాల్ లోకి అనుమతిస్తూ, తదుపరి వారి సమక్షం టోకెన్ నెంబర్ లని డ్రాప్ బాక్స్ లో వేసి, డ్రా చెయ్యడం జరిగిందని తెలిపారు. లాటరీ పద్ధతిని పర్యవేక్షణా కోసం జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, జిల్లా మద్యం అబ్కారీ అధికారి సి హెచ్ లావణ్య , ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిరంజీవి కూతురిపై మెగా ఫ్యాన్స్ ట్రోలింగ్!

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న సోషియో ఫాంటసీ అడ్వెంచర్ యాక్షన్ మూవీ 'విశ్వంభర'. మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న సోషియో ఫాంటసీ అడ్వెంచర్ యాక్షన్ మూవీ 'విశ్వంభర'. బింబిసార ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో ఈ మెగా మూవీ తెరకెక్కుతోంది. వచ్చే ఏడాది విడుదల కాబోతున్న ఈ సినిమా టీజర్ ను దసరా స్పెషల్ గా రిలీజ్ చేశారు. దీనికి ఆడియన్స్ నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. యూట్యూబ్ లో వ్యూస్ బాగానే వస్తున్నాయి కానీ, అదే స్థాయిలో నెగిటివ్ కామెంట్లు కూడా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా విఎఫ్ఎక్స్ క్వాలిటీ బాలేదని, కాస్ట్యూమ్ డిజైనింగ్ సరిగా లేదనే విమర్శలు వచ్చాయి. చిరంజీవి సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చిన దగ్గర నుంచీ ఆయన పెద్ద కుమార్తె సుస్మిత కొణిదెల కాస్ట్యూమ్ డిజైనర్ గా వర్క్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు 'విశ్వంభర' చిత్రానికి కూడా మెగా డాటరే కాస్ట్యూమ్ డిజైనింగ్ చేసింది. టీజర్ చూసిన తర్వాత, ఆమె వర్క్ పట్ల మెగా అభిమానులు తమ నిరాశను వ్యక్తం చేస్తున్నారు. స్టైలింగ్ అస్సలు బాగోలేదని, ట్రెండ్ కు తగ్గట్టుగా ప్రెజెంట్ చేయడం లేదని సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. టీ-షర్ట్ పైన షర్ట్ వేసుకొని స్లీవ్స్ మడత పెట్టడం, మెడలో ఒక చైన్, దానికో లాకెట్.. సుస్మిత అక్కకి తెలిసిన స్టైలింగ్ ఇదేనని ఓ మెగా ఫ్యాన్ ట్విట్టర్ ఎక్స్ లో పోస్ట్ పెట్టాడు. ఖైదీ నెం.150, ఆచార్య, వాల్తేరు వీరయ్య, భోళా శంకర్ సినిమాల్లో మెగాస్టార్ ను చూస్తే ఈ విషయం ఇట్టే అర్థమవుతుందని చెప్పాడు. మరో అభిమాని గత నాలుగైదు సినిమాల్లో చిరంజీవి లుక్స్ ని పక్కపక్కన పెట్టి, "విశ్వంభర"తో కంపేర్ చేస్తూ మీమ్ పోస్ట్ చేశాడు. సుష్మితకి కలర్ కాంబినేషన్స్ ఎలా వర్క్ చేస్తాయో తెలియదు, రొటీన్ కలర్ ప్యాలెట్ పట్టుకొని అవే షర్ట్ డిజైన్ చేస్తోంది అని ఓ నెటిజన్ పోస్ట్ పెట్టాడు. ఒకప్పటి బాస్ స్టైల్ కి ఇప్పటి స్టైలింగ్ అసలు మ్యాచ్ చెయ్యడం లేదని.. అభిమానులమైన మాకే చిరాకు దొబ్బుతుందని కామెంట్ పెట్టాడు. మెగాస్టార్ లుక్ ను మెరుగుపరచాల్సింది పోయి, ఆమె తన కాస్ట్యూమ్స్ స్టైలింగ్ తో ఇంకా తగ్గిస్తోందని ఫ్యాన్స్ వాపోతున్నారు. సినిమా రిజల్ట్ ను పక్కన పెడితే, ప్రతీ దాంట్లో చిరంజీవిని అలానే చూడటం ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. మెగాస్టార్ తన కూతురును రాబోయే ప్రాజెక్ట్స్ కు దూరంగా ఉంచాలని సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేస్తున్నారు. అయితే కేవలం టీజర్ చూసి సినిమా అంతా బిగ్ బాస్ అలాంటి కాస్ట్యూమ్స్ లోనే కనిపిస్తారని అనుకోవడం కరెక్ట్ కాదని, సినిమాలో ఆయన లుక్స్ మెరుగ్గా ఉండొచ్చేమో అని మరికొందరు మెగా ఫ్యాన్స్ మాత్రం సుస్మితకు మద్దతుగా నిలుస్తున్నారు. ఇదిలా ఉంటే గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ అనే బ్యానర్ స్థాపించి నిర్మాతగా మారిన సుష్మిత కొణిదెల.. తన భర్తతో కలిసి సినిమాలు తీయాలని నిర్ణయించుకుంది.

ఇప్పటికే తన తండ్రితో ఓ సినిమా రూపొందించాలని ప్లాన్ చేసుకుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చింది కానీ, ప్రస్తుతానికి ఆ ప్రాజెక్ట్ పనులు పక్కన పెట్టారని తెలుస్తోంది. 'విశ్వంభర' రిలీజైన తర్వాత చిరంజీవి తన కుమార్తె ప్రొడక్షన్ లో సినిమా గురించి ఆలోచించే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది.

ఒకే ఫ్రేమ్ లో రజిని, ప్రభాస్, సూర్య..!

టైటిల్ చూసి ఇదేదో పెద్ద మల్టీస్టారర్ సినిమా అయ్యుంటుంది అనుకుంటే పొరపడినట్టే. అసలు రజిని, ప్రభాస్, సూర్య ఈ కాంబో సినిమా పడితే రికార్డులన్నీ తిరగ రాయడం కాదు షెడ్ కి వెళ్లాల్సిందే. ఐతే ఈ కాంబో ఒప్పించేలా కథ రెడీ అయితే మాత్రం వారు సినిమా చేయడానికి రెడీ అనే చెప్పొచ్చు. ఐతే ప్రస్తుతం సినిమా కాదు కానీ ఒకే వేదిక మీద ఈ ముగ్గురు కనిపించనున్నారు. అది కూడా సూర్య సినిమా ఈవెంట్ కోసం రజిని, ప్రభాస్ స్పెషల్ గెస్ట్ లుగా వస్తున్నారని తెలుస్తుంది. సూర్య ప్రస్తుతం చేస్తున్న కంగువ సినిమా నవంబర్ 14న రిలీజ్ కు సిద్ధమైంది. ఈ సినిమా ఆడియో ఈవెంట్ ను భారీగా ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. యువి క్రియేషన్స్, స్టూడియో గ్రీన్ కలిసి నిర్మిస్తున్న కంగువ సినిమాను శివ డైరెక్ట్ చేస్తున్నారు. పీరియాడికల్ కథతో వస్తున్న ఈ సినిమాలో సూర్య నట విశ్వరూపం చూపించారని తెలుస్తుంది. ఐతే సూర్య కంగువ సినిమా వేడుకకు ప్రభాస్ రావడం వెనక రీజన్ యువి క్రియేషన్స్ అని తెలుస్తుంది.

సన్నని నడుముతో మాయ చేస్తోన్న సిమ్రాన్ పాప

తెలుగమ్మాయి సిమ్రాన్ చౌదరి హమ్ తుమ్ అనే సినిమా సినిమా ద్వారా టాలీవుడ్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తెలు గమ్మాయి సిమ్రాన్ చౌదరి హమ్ తుమ్ అనే సినిమా సినిమా ద్వారా టాలీవుడ్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఇక 2017లో ఫెమినా మిస్ తెలంగాణ టైటిల్‌ను గెలుచుకున్న అమ్మడికి టాలీవుడ్ లో అవకాశాలు పెరిగాయి. ఆ తరువాత మోడలింగ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా ఈ నగరానికి ఏమైంది సినిమాలో నటించడం ద్వారా ఆమె కెరీర్ యూ టర్న్ తీసుకుంది. తర్వాత బొంబాట్, చెక్, పాగల్, సెహరి తదితర సినిమాలలో కనిపించింది. అల్లరి నరేష్ హీరోగా నటించిన ఆ ఒక్కటి అడక్కు సినిమాలో సిమ్రాన్ చిన్న పాత్రలో మెరిసింది. అలాగే లవ్ మీ అనే సినిమాలో కీలక పాత్రలో నటించింది. కానీ ఇప్పటివరకు గ్లామర్ రోల్స్‌లోనే ఎక్కువగా కనిపిస్తోంది. మరింత ప్రభావవంతమైన పాత్రలో నటించి తన ప్రతిభను ప్రూవ్ చేసుకునే అవకాశం కోసం ఎదురుచూస్తుంది. సినిమాలతో పాటు మోడలింగ్‌లో కూడా రాణిస్తూ ఉంటుంది. సిమ్రాన్ చౌదరి సోషల్ మీడియాలో చాలా యాక్టివ్. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తన ఫోటోలు, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను పంచుకుంటూ అభిమానులతో కలిసిపోతుంది. తన గ్లామరస్ ఫోటోషూట్‌లు, యాక్టివిటీస్ వైరల్ అవుతూ ఉంటాయి. సిమ్రాన్ చౌదరి ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ ఫోటోలు ఆమె సింప్లిసిటీ, గ్లామర్ ని హైలెట్ చేస్తున్నాయి. డెనిమ్ జీన్స్, సన్నని టాప్‌లో కూల్ లుక్‌లో కనిపిస్తూ, ఆమె నేచురల్ హ్యూమర్‌తో అభిమానుల హృదయాలను గెలుచుకుంటోంది. వర్షాన్ని ఆస్వాదిస్తూ మంచి క్యాప్షన్‌లతో రోజువారీ జీవితాన్ని ఆనందంగా ఎలా చూడాలో చెబుతోంది. ఈ పోస్టు మంచి స్పందన పొందుతూ, కామెంట్లలో ఆమె ఫ్యాన్స్ పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. ఇక ఆమె కెరీర్ విషయానికి వస్తే ప్రస్తుతం ఒక తెలుగు సినిమాతో పాటు తమిళంలో కూడా చిన్న బడ్జెట్ సినిమాలో ఛాన్స్ అందుకున్నట్లు సమాచారం. త్వరలోనే ఒక వెబ్ సీరిస్ ప్రాజెక్టుతో బిజీ అవ్వనున్నట్లు తెలుస్తోంది. అయితే సిమ్రాన్ ఒక మంచి హిట్ కోసం ఎదురుచూస్తోంది. మంచి సక్సెస్ అందుకొని ఫామ్ లోకి రావాలని అనుకుంటోంది. మరి ఆమెకు వచ్చే అవకాశాలు ఎలాంటి ఫలితాన్ని అందుకుంటాయో చూడాలి.

మహిళ టి20 వరల్డ్ కప్ లో భారత్ కు వింత పరిస్థితి

తాజాగా మరోసారి ప్రపంచ కప్ జరుగుతున్నప్పటికీ.. సెమీఫైనల్ కు అయినా చేరుతుందా? అనే సందిగ్ధ నెలకొంది. హార్డ్ హిట్టర్లు.. మేటి స్పిన్నర్లు.. మెరుగైన పేస్ బౌలర్లతో ఆధునిక మహిళల క్రికెట్ లో పెద్ద జట్టే అయినా ఇప్పటివరకు టి20 ప్రపంచ కప్ ను కైవసం చేసుకోలేకపోయింది భారత జట్టు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ వంటి జట్లు మనకంటే బలంగా ఉండడమే దీనికి కారణం. న్యూజిలాండ్ ను కూడా తీసిపారేయలేం. ఆసీస్ మహిళలు అయితే మరీ పురుషుల తరహాలో దూకుడుగా ఆడుతుంటారు. ఈ నేపథ్యంలోనే మన జట్టు ప్రపంచం చాంపియన్ అయ్యే అవకాశాలు దక్కడం లేదు. తాజాగా మరోసారి ప్రపంచ కప్ జరుగుతున్నప్పటికీ.. సెమీఫైనల్ కు అయినా చేరుతుందా? అనే సందిగ్ధ నెలకొంది. ఉప ఖండం జట పైనే ప్రతాపం? మహిళల క్రికెట్ లో భారత్ ప్రతాపం అంతా ఉప ఖండం జట్లపైనే అన్నట్లుంది. ప్రస్తుత టి20 ప్రపంచ కప్ లో తొలి మ్యాచ్ లో న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయిన మన జట్టు.. ఆ తర్వాత పాకిస్థాన్, శ్రీలంక మహిళలపై గెలిచింది. ఆదివారం ఆస్ట్రేలియాపై పరాజయం పాలైంది. దీంతోపాటే సెమీస్ అవకాశాలూ సంక్లిష్టంగా మారాయి. గ్రూప్-ఎ లో సెమీస్ చేరాలంటే కనీసం మూడు మ్యాచ్ లు గెలవాలి. కానీ, భారత్ రెండే నెగ్గింది. ఇక మనం చేయాల్సింది ఏమంటే.. 'పాకిస్థాన్' గెలవాలని కోరుకోవడమే. అంటే మొన్న ఓడించిన జట్టును నేడు గెలవాలని కోరుకుంటున్నాం. ఎందుకంటే..? ఈ ఒక్కసారి గెలువు.. పాకిస్థాన్ పై మనపై ఆడినా, వేరే జట్లపై ఆడినా ఓడిపోవాలనే కోరుకుంటాం. కానీ, ఈసారి మాత్రం గెలవాలని కోరుతున్నారు భారత అభిమానులు. ఎందుకంటే.. టీ20 ప్రపంచకప్ లో అలాంటి పరిస్థితి నెలకొంది. సోమవారం గ్రూప్ చివరి మ్యాచ్ లో న్యూజిలాండ్ తో పాకిస్థాన్ ఆడనుంది. ఒకవేళ పాక్ గెలిస్తే భారత్ సెమీస్ కు చేరే చాన్స్ లు సజీవంగా ఉంటాయి. కివీస్ విజయం సాధిస్తే మాత్రం భారత్ ఇంటికే. అప్పుడు న్యూజిలాండ్ సెమీస్ వెళ్తుంది. ఇప్పటికే ఆస్ట్రేలియా నాలుగుకు నాలుగు విజయాలతో సెమీస్ చేరింది. 4 మ్యాచ్ లలో 2 విజయాలతో భారత్ రెండో స్థానంలో ఉంది. కివీస్ 3 మ్యాచ్ లలో రెండు నెగ్గింది. పాయింట్లలో మూడో స్థానంలో కొనసాగుతోంది. రన్ రేట్ లో భారత్ (౦0.322) కంటే న్యూజిలాండ్ (౦0.282) వెనకబడింది. పాకిస్థాన్ చేతిలో కివీస్ ఓడిపోతే.. భారత్ గ్రూప్-ఎలో రెండో స్థానంతో సెమీస్ కు వెళ్తుంది. ఓ మెలిక ఉంది.. న్యూజిలాండ్ పై పాకిస్థాన్ గెలిచినా ఓ మెలిక ఉంది. అదేంటంటే.. రన్ రేట్ తేడా మరీ ఎక్కువ ఉండకూడదు. ప్రస్తుతం పాక్ నెట్ రన్ రేట్ (-0.488) చాలా తక్కువగానే ఉంది. ఈ విషయంలో భారత్ ను అధిగమించని విధంగా పాకిస్థాన్ గెలుపు ఉండాలి. అలాగైతేనే భారత్ సెమీ ఫైనల్స్ కు వెళ్తుంది. అంటే పాక్ గెలవాలి కానీ.. మన కంటే తక్కువ స్థాయిలో ఉండాలి అని కోరుకోవాలి. ఉదాహరణకు న్యూజిలాండ్ తొలుత బ్యాటింగ్ కు దిగి 150 పరుగులు చేస్తే.. పాకిస్థాన్ ఈ స్కోరును 9.1 ఓవర్లలోనే అందుకోకూడదు. పాక్ గనుక 55 బంతుల్లోనే టార్గెట్ ఛేదిస్తే ఆ జట్టే సెమీస్ కు వెళ్తుంది. అదే పాకిస్థాన్ తొలుత బ్యాటింగ్ కు దిగిన న్యూజిలాండ్ కు 150 పరుగుల టార్గెట్ పెడితే.. దానిని అందుకోలేకపోతే కివీస్ ఇంటికెళ్లిపోతుంది. కానీ.. పాకిస్థాన్ గెలుపు తేడా మాత్రం 53 పరుగులుగా ఉండకూడదు. 53 కంటే ఎక్కువ పరుగుల తేడాతో పాక్ గెలిస్తే ఆ జట్టే సెమీ ఫైనల్స్ కు వెళ్తుంది.

ఇవేవీ కాకుండా మ్యాచ్ రద్దయినా న్యూజిలాండ్ కే మేలు. కారణం.. చెరో పాయింట్ ఇస్తారు కాబట్టి. మ్యాచ్ రద్దయితే, భారత్-పాక్ రెండూ ఇంటికే. అంతేకాక.. పాకిస్థాన్ పై ఒక్క పరుగుతో గెలిచినా చాలు న్యూజిలాండ్ కే సెమీస్ బెర్తు. కొసమెరుపు: భారత్ నే ఓడించిన న్యూజిలాండ్ కు పాకిస్థాన్ పెద్ద కష్టం కాదు. అయితే, మన దాయాది అద్భుతం చేయాలని కోరుకుందాం.

అతడు లెగ్ స్పిన్నర్ టు పేసర్ టు ఆల్ రౌండర్.. కారణమేంటి?

ప్రస్తుతం మనకు తెలిసిన అతడు వేరు.. తెలియని విశేషాలు ఎన్నో..? టీమ్ ఇండియాలో కెప్టెన్ అయ్యే చాన్స్ ఉన్న కొద్దిమంది ఆటగాళ్లలో అతడొకడు.. దూకుడైన బ్యాటింగ్ మాత్రమే కాదు.. పదునైన పేస్ బౌలింగ్ కూడా చేయగల సమర్థుడతడు.. టి20, వన్డేల్లో అతడి పాత్ర ఏమిటో అందరికీ తెలుసు.. కానీ, గాయాల బెడద లేకుంటే టెస్టుల్లోనూ మ్యాచ్ విన్నరే. అలాంటి ప్లేయర్ ఈ రోజు 31వ పుట్టినరోజు జరుపుకొంటున్నాడు. ప్రస్తుతం మనకు తెలిసిన అతడు వేరు.. తెలియని విశేషాలు ఎన్నో..? ఆటిట్యూడ్ కా బాప్ టీమ్ ఇండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా 1993 అక్టోబరు 11న జన్మించాడు. పదేళ్ల కిందటే జాతీయ జట్టులోకి వచ్చిన అతడు మధ్యలో గాయంతో ఏడాది పాటు మైదానానికి దూరమయ్యాడు. 2023లో జరిగిన వన్డే ప్రపంచ కప్ లో హార్దిక్ మధ్యలోనే వైదొలగడం జట్టును దెబ్బకొట్టింది. అయితే, ఈ ఏడాది జరిగిన టి20 ప్రపంచ కప్ ఫైనల్స్ లో ఫైనల్ ఓవర్ ను అద్భుతంగా వేసి దేశానికి కప్ అందించాడు. చివరి ఓవర్‌లో 16 పరుగులు అవసరం కాగా.. మిల్లర్ ను ముందే ఔట్ చేశాడు. మ్యాచ్ లో పాండ్యా 3 ఓవర్లలో 20 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు తీశాడు. కాగా, 145 కిలోమీటర్ల వేగం కూడా అందుకోగల పాండ్యా ఒకప్పుడు లెగ్ స్పిన్నర్ అంటే ఆశ్చర్యపోవాల్సిందే. కానీ, ఓ సందర్భం అతడి కెరీర్ ను మార్చింది. క్రికెట్ కోసం సూరత్ నుంచి బరోడాకు హార్దిక్ పాండ్యా సొంత నగరం సూరత్. అతడి తండ్రి హిమాన్షు పాండ్యా తన ఇద్దరు కుమారుడు కృనాల్, హార్దిక్ లు క్రికెట్ లో ఎదిగేందుకు బరోడాకు మారాడు. భారత మాజీ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ కిరణ్ మోరే అకాడమీలో చేర్పించాడు. హార్దిక్ వ్యక్తిగత కోచ్ జితేంద్రకుమార్. ఏడేళ్ల వయసులోనే అతడి వద్ద చేరాడు. అప్పటికి బ్యాటింగ్ మాత్రమే చేసేవాడు. చాలా ఆలస్యంగా బంతిని పట్టాడు. అయితే, అది కూడా పేసర్ గా కాదు.. లెగ్ స్పిన్నర్ గా. తర్వాత ఫాస్ట్ బౌలర్ గా హార్దిక్ సామర్థ్యాన్ని మరో చిన్ననాటి కోచ్ సనత్ కుమార్ గుర్తించాడు. నెట్ సెషన్ లో లోయర్ ఆర్డర్ బ్యాట్స్ మెన్ ప్రాక్టీస్ కోసం కొంతమంది ఫాస్ట్ బౌలర్లు అవసరం అయ్యారు. రెగ్యులర్ ఫాస్ట్ బౌలర్లంతా అలసిపోవడంతో సనత్ కుమార్ నెట్స్ లో బౌలింగ్ చేయమని హార్దిక్ ను అడిగాడు. గంటకు 130 కిలోమీటర్ల వేగంతో బంతిని విసరడంతో పాటు అతడి నియంత్రణను చూసి అందరూ ఆశ్చర్యపోయారు. దీంతో సనత్ కుమార్ శిక్షణ ప్రారంభించాడు. మొదటినుంచి హార్డ్ హిట్టరే.. హార్దిక్ మొదటి నుంచి హార్డ్ హిట్టరేనట. అంతేకాదు టాప్ ఆర్డర్ బ్యాట్స్ మెన్ కూడా. గంటల తరబడి బ్యాటింగ్ చేయగల సామర్థ్యం ఉందని అతడి మాజీ కోచ్ లు తెలిపారు.

ప్రజలకు సారీ చెప్పిన స్టార్ క్రికెటర్!

బంగ్లాదేశ్ లో రిజర్వేషన్ల కారణంగా మొదలైన అల్లర్లు తీవ్ర రూపం దాల్చడంతో ప్రధాని షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి భారత్‌కు వచ్చిన సంగతి తెలిసిందే. కొద్ది రోజుల క్రితం చెలరేగిన మత ఘర్షణల నేపథ్యంలో 300 మందికిపైగా చనిపోయారు. ఆ సమయంలో వేలాదిమంది దేశం విడిచి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని దేశం విడిచి వెళ్లారు. అయితే, ఆ సమయంలో జరిగిన గొడవలపై బంగ్లాదేశ్ క్రికెటర్ షకీబ్ అల్ హసన్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఆనాడు అల్లర్ల సమయంలో స్పందించకుండా మౌనంగా ఉన్నానని, అందుకు బంగ్లాదేశ్ ప్రజలకు క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. అవామీ లీగ్ నేతృత్వంలోని ప్రభుత్వ పతనానికి దారితీసిన నిరసనలపై మౌనంగా ఉన్నందుకు క్షమించాలని కోరారు. బంగ్లాదేశ్ పార్లమెంటు సభ్యుడు అయిన షకీబ్...ఆ రాజకీయ సంక్షోభంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపారు. అంతేకాదు, ఈ నెల 21న తాను చివరి అంతర్జాతీయ మ్యాచ్ ను సొంతగడ్డపై ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్య ఆడాలనుకుంటున్నానని, ఆ మ్యాచ్ కు వచ్చి తనకు మద్దతుగా నిలవాలని కోరారు. అక్టోబర్ 21 నుంచి దక్షిణాఫ్రికాతో ప్రారంభం కానున్న 2 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా తొలి టెస్టులో షకీబ్ రిటైర్మెంట్ ప్రకటించనున్నారు. ఆ గొడవల్లో చనిపోయిన వారిని స్మరించుకుంటున్నానని, ఏ త్యాగం చేసిన నష్టాన్ని పూర్తిగా పూడ్చలేమని అన్నారు. ఆ క్లిష్ట సమయంలో తన మౌనం వల్ల బాధపడ్డ లేదా నిరాశకు గురైన వారి భావాలను అర్థం చేసుకున్నానని, ఆ నిరసనలపై స్పందించనందుకు, మౌనంగా ఉన్నందుకు హృదయపూర్వకంగా క్షమాపణలు కోరుతున్నానని చెప్పారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmangarlveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publications, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com